

12 పేజీలు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఖమ్మం
ఆదివారం | 26 నవంబర్ 2023 | www.navatelangana.com

పువ్వాడ అజయ్ ఇంటింటి ప్రచారం

- పని చేసే వారిని ప్రోత్సహించాలి
- మంత్రి పువ్వాడ



6లో...


వలస దారుల ఆటలు ఇక్కడ సాగవు

- ప్రజల గుండెల్లో నేను... నా గుండెలో ప్రజలున్నారు
- అమావాస్య... పున్నమి వాసులకు ప్రజలే బుద్ధి చెబుతారు



12లో...





రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన కేసీఆర్

- బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే.. మోడీ తమ్ముడే కేసీఆర్
- ఖమ్మం, పాలేరు, సత్తుపల్లి, మధిర నియోజకవర్గాల్లో రోడ్‌షోలు, సభలో ప్రియాంకగాంధీ
- పెద్దతండలో జనసంద్రంగా రోడ్‌షో... ఉప్పొంగిన ప్రియాంక... వ్యాన్‌పైనే స్టెప్పులు

" ఈ రాష్ట్రం మీ శ్రమతో ఏర్పడింది. తెలంగాణ ఆడబిడ్డలు రాష్ట్రాన్ని నిర్మించారు. యువత పోరాడి తెచ్చుకుంది... అటువంటి ఈ రాష్ట్రంలో ఉద్యోగాలు వచ్చాయా? మరీ కేసీఆర్ కుటుంబంలో వచ్చాయి కదా..!. రైతులకు రుణమాఫీ అయిందా? కాలేదు కదా..! ఇళ్లు, రుణమాఫీ, ఉద్యోగాలు ఇవేవీ కావాలన్నా కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురండి.." అని కాంగ్రెస్ జాతీయ నాయకురాలు ప్రియాంకగాంధీ పిలుపునిచ్చారు.

వివరాలు మెయిన్‌లో...



అమ్ముడుపోని నాయకులను ఎన్నుకోండి

- ప్రజా హక్కుల మీద మోడీ దాడులు
- సీపీఐ (ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచూరి
- పాలేరు నియోజకవర్గం అభ్యర్థి తమ్మినేని విజయాన్ని కాంక్షిస్తూ సభ
- కమ్యూనిస్టులు చట్ట సభల్లో ఉంటేనే ప్రజలకు మేలు: తమ్మినేని

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

అమ్ముడు పోని నాయకులను ఎన్నుకోవాలని సీపీఐ (ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచూరి సూచించారు. విప్లవకారులకు తీర్థ యాత్రలాంటివి ఎన్నికలన్నారు. సీపీఐ (ఎం) గెలిస్తే అది ప్రజల విజయం అన్నారు. సీపీఐ (ఎం) పాలేరు నియోజకవర్గ అభ్యర్థి తమ్మినేని వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ ఖమ్మం రూరల్ మండలం ఎం వి పాలెం లో శనివారం రాత్రి ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఏచూరి మాట్లాడారు. పేదలు మరింత పేదలుగా.. ధనవంతులు మరింత ధనవంతులుగా తయారయ్యే పాలనను మోడీ తెస్తున్నారన్నారు.

మిగతా 11లో...





మాది సంఘర్షణ యాత్ర

వారిది డబ్బుల యాత్ర

- బృందాకారత్‌కి ఘన స్వాగతం కలికిన ఎర్రసైన్యం
- ఐదువందల బైక్ లతో సీపీఎం శ్రేణులు
- తనికెళ్ల నుంచి వైరా వరకు భారీ ర్యాలీ
- ఆ గ్యారెంటీలేని అభ్యర్థులను ఓడించండి
- నున్నా నాగేశ్వరరావు

నవతెలంగాణ–కొణిజర్ల

ఈ రోజు మేము నిర్వహించేది రోడ్ షో కాదని సంఘర్షణ యాత్ర అని బీఆర్ఎస్ కాంగ్రెస్ లది డబ్బుల యాత్ర అని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎంపి బృందాకారత్ విమర్శించారు. సీపీఐ(ఎం) వైరా నియోజకవర్గ అభ్యర్థి భూక్యా వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ తనికెళ్ల

మిగతా 4లో...

భద్రాద్రి అరుణమయం

- కారం పుల్లయ్య గెలుపు కోసం
- కదం తొక్కిన కామ్రేడ్లు
- మన్యం ముద్దుబిడ్డ పుల్లయ్యను
- అసెంబ్లీకి పంపండి
- త్రిపుర మాజీ సీఎం మాణిక్ సర్కార్

సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య గెలుపు కాంక్షిస్తూ భద్రాచలం పట్టణంలో త్రిపుర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ నిర్వహించిన రోడ్డు షోతో భద్రాద్రి అరుణమయం అయింది. బ్రిడ్జి సెంటర్లో ప్రారంభమైన రోడ్ షో అడుగడుగునా ప్రజల నీరాజనాలతో కార్యకర్తలు అభిమానులు పూల వర్షం కురిపిస్తుంటే కిక్కిరిసిన జనం మధ్య పోరాటాలకు జై జైలు పలుకుతూ అమరవీరులకు జోహార్ అర్పిస్తూ అంబేద్కర్ సెంటర్ వరకు కొనసాగింది. అంబేద్కర్ సెంటర్లో నిర్వహించిన కార్నర్ మీటింగ్లో ఉద్యమాల రథసారథి నవ యువకుడు కారం పుల్లయ్యను అసెంబ్లీకి పంపి ఈ ప్రాంత ప్రజల గొంతును అసెంబ్లీలో వినపడేలాగా చేయాలని త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ పిలుపునిచ్చారు.

వివరాలు మెయిన్‌లో...



c m y k

క్యాడర్‌లో జోష్ నింపిన బృందా కారత్ రోడ్ షో...

• భారీగా తరలివచ్చిన కామ్రేడ్స్

నవతెలంగాణ-వైరా టౌన్



తెలంగాణకు పోరాటాల చరిత్ర ఉందని, ఎర్రజెండా ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య నాయకత్వంలో చాలా పోరాటాలు చేశామని, ఎన్నికల్లో గెలిచినా, ఓడినా పోరాటాలు చేయడానికి బయపడేది లేదని, వెనకడుగు వేసేది లేదని, పోరాటాలు ఆపేది లేదని సిపిఐ(ఎం) పోలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కారత్ ఉత్తేజపరుస్తూ చేసిన ఉపన్యాసం కార్యకర్తలలో నూతన ఉత్తేజాన్ని నింపింది. సిపిఐ(ఎం) వైరా నియోజకవర్గం అభ్యర్థి భూక్యా వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ శనివారం పోలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కారత్ నిర్వహించిన రోడ్ షో వలన సిపిఐ(ఎం) క్యాడర్‌లో జోష్ వచ్చింది. వైరా గడ్డపైన ఎర్రజెండా సత్తా చటడం కోసం ఎన్నికల్లో ఒంటరిగా పోటి చేస్తున్నామని, ఎన్నికల సమరంలో ఎర్ర జెండ సత్త చాటాలని సిపిఐ(ఎం) కార్యకర్తలు నయా జోష్ తో రోడ్ షో ర్యాలీలో పాల్గొన్నారు. చిన్న, పెద్ద ఆడ మగ తేడా లేకుండా ప్రతి ఒక్కరు అరుణ పతాకాన్ని చేతపట్టి సిపిఐ(ఎం)అభ్యర్థి భూక్యా వీరభద్రంను గెలిపించండి అంటూ వందల సంఖ్యలో పార్టీ కార్యకర్తలు తనికెళ్ళ గ్రామం నుంచి వైరా రింగ్ రోడ్డు వరకు బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఐద్వా వైరా పట్టణ కార్యదర్శి గుడిమెట్ల రజిత స్వయంగా బైక్ నడుపుతూ ర్యాలీలో పాల్గొన్నారు. ఎక్కువ సంఖ్యలో ప్రజలు, పార్టీ అభిమానులు తరలిరావడంతో రింగ్ రోడ్డు ప్రాంతం నిండిపోయింది. రానున్న అసెంబ్లీ ఎన్నికలలో వైరా గడ్డపై సిపిఐ(ఎం) తన సత్తా చాటే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

సీపీఐ(ఎం) అభ్యర్థి దుగ్గి కృష్ణాను గెలిపించాలని ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-కామేపల్లి



సీపీఐ(ఎం) ఇల్లందు నియోజకవర్గ అభ్యర్థి దుగ్గి కృష్ణాను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని శనివారం కామేపల్లి మండలంలో సీపీఐ(ఎం) కామేపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రశ్నించే గొంతుకను అసెంబ్లీకి పంపించినట్లయితే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని ఇల్లందు నియోజకవర్గ ప్రాంత ప్రజలకు సాగునీటి ప్రాజెక్టుల కోసం ప్రత్యేకంగా పోరాటాలు చేసేందుకు అవకాశం ఉంటుందని ప్రజలు గమనించాలన్నారు. పార్టీలు మారే వారికి తగిన బుద్ధి చెప్పి ఎర్రజెండా పార్టీ దుగ్గి కృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కామేపల్లి మండల కార్యదర్శి అంబటి శ్రీనివాసరెడ్డి, గుండా వెంకటరెడ్డి, అడపా ఉపేందర్, పార్టీ సీనిర్ నాయకులు వింజం నాగభూషణం, బాధాతు శ్రీను, కాటినేని కృష్ణమూర్తి, కిన్నెర రామచంద్రయ్య, ఉపతల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

తమ్మినేని గెలుపుకై ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఖమ్మం రూరల్



సీపీఐ(ఎం) పాలేరు అభ్యర్థి తమ్మినేని వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని పలు గ్రామాల్లో సీపీఐ(ఎం) శ్రేణులు ఆయా గ్రామాల శాఖల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి నిజాయితీపరులకే పట్టం కట్టాలని, 50 ఏళ్లుగా జెండా మార్చని తమ్మినేనికే ఓటు వేయాలని, తమ్మినేని నిజాయితీని, ఎర్రజెండా చరిత్రను ప్రజలకు తెలుపుతూ ఈవీయంలో ఐదవ నెంబర్‌లో ఉన్న సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషిచేసిన తమ్మినేని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు డాక్టర్ బత్తినేని వెంకటేశ్వరరావు, సిద్ధినేని కోటయ్య, తమ్మినేని తనయుడు సంఘమిత్ర, నంద్ర ప్రసాద్, ఉరడీ సుదర్శన్‌రెడ్డి, పి.సంగయ్య, పి.మోహన్‌రావు, తోట పెద్ద వెంకటరెడ్డి, నందిగామ కృష్ణ, యండపల్లి వెంకట్రామయ్య యామిని ఉపేందర్, పెండ్యాల సుమతి, తమ్మినేని వెంకట్రావు, పెంట్యాల నాగేశ్వరరావు, కోటి శ్రీనివాసరావు, వరగాని మోహన్‌రావు, దొడ్డ వెంకటప్పయ్య, సీతారాం రెడ్డి, దగ్గుపాటి వైకుంఠం, శానం వీరబాబు, ముత్తయ్య, బాలరాజు, పల్లె శ్రీనివాసరావు, తాటి వెంకటేశ్వర్లు, అరేంపుల ఉపేందర్, కర్లపూడి సుభద్ర, సుమతీ, పద్మ పుల్లయ్య, పొన్నెకంటి అనిష్, విజయ్‌రెడ్డి, దుండిగల నాగయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నాన్నకు ఒక్క అవకాశం ఇవ్వండి

కమల్ రాజ్ తనయుడు అభ్యుదయ్

నవతెలంగాణ-బోనకల్

మధిర నియోజకవర్గ అభివృద్ధి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోనే సాధ్యమవుతుందని, ఆ అభివృద్ధి జరగాలంటే నాన్న లింగాల కమల్ రాజును ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు తనయుడు అభ్యుదయ్ ఓటర్లను కోరారు. బోనకల్ మండల కేంద్రంలో కమల్ రాజు విజయాన్ని కాంక్షిస్తూ తనయుడు అభ్యుదయ్ బోనకల్లులో, కూతురు అభిజ్ఞ చొప్పకట్లపాలెంలో శనివారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో కుమారుడు, కుమార్తె ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ ఎన్నికల ప్రచారంలో బోనకల్ సొసైటీ అధ్యక్షులు చావా వెంకటేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు గుండపనేని సుధాకర్‌రావు, కార్యదర్శి తెల్లారి రమేష్, వడ్డే నవీన్, తన్నీరు పుల్లారావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుండి 100 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-కల్లూరు

మండల పరిధిలోని వాచ్య నాయక్ తండ గ్రామంలో రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథరెడ్డి, కొండూరు సుధాకర్, సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలోకి 100 కుటుంబాలు శనివారం చేరాయి. ఈ సందర్భంగా బండి పార్థసారథిరెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలను ఆకర్షితులై పార్టీలో చేరినందుకు అభినందనలు తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గులాబీ కండువాలు కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు పాలెపు రామారావు, జడ్పిటిసి కట్టా అజయ్ కుమార్, ఎంపీపీ బీరవల్లి రఘు పాల్గొన్నారు. భానోత్ లక్ష్మణ్, కృష్ణ, నేపాల్ ఆధ్వర్యంలో బి ఆర్ఎస్ పార్టీలో చేరారు.

ప్రజా సమస్యలపై పట్టున్న వీరభద్రంను గెలిపిద్దాం

• సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు శోభన్

• కారేపల్లిలో సీపీఐ(ఎం) జోరుగా ప్రచారం

నవతెలంగాణ-కారేపల్లి



పేదల ప్రజల సమస్యలు ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కారం మార్గాలు తెలిసిన నేత సీపీఐ(ఎం) వైరా అభ్యర్థి భూక్యా వీరభద్రంను గెలిపించుకోని నిశ్చింతగా ఉందమనిసీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు మూడు శోభన్ అన్నారు. శనివారం కారేపల్లి మండలంలోని రంగురాళ్లబోడు, మూడుతండా, రేలకాయలపల్లి ప్రాంతంలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. వ్యవసాయ కార్మికులు, రైతుల వద్దకు వెళ్ళి బ్యాలట్ యూనిట్‌ను చూపుతూ భూక్యా వీరభద్రం సుత్తికొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా మూడు శోభన్ మాట్లాడుతూ చట్టసభలలో పేదల సమస్యలు లెవనెత్తేవారు లేక పేదలు బాధలు పడుతున్నారన్నారు. ప్రజాసంక్షేమం అంటే పథకాలే కావని, పేదల జీవన ప్రమాణాలు పెంచటం కావాలన్నారు. పేదలకు పోడు భూముల దక్కటానికి నిర్బంధాలు, జైలు కెళ్లిన చరిత్ర భూక్యా వీరభద్రందన్నారు. త్యాగాల చరిత్ర ఉన్న వీరభద్రం గెలిపించుకోవల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యనమగండ్ల రవి, భూక్యా శ్రీను, రాచర్ల రణదీర్, బానోత్ బిక్కు తదితరులు పాల్గొన్నారు.

పొంగులేటి గెలవాలని 100 కిలోమీటర్లు పాదయాత్ర

• శీన్నన రావాలి... దోపిడి పాలన పోవాలి...

• సీపీఐ నాయకులు కుంచెం బిక్షం

నవతెలంగాణ-నేలకొండపల్లి



సిపిఐ బలపరిచిన పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గెలుపు కోసం నేలకొండపల్లి మండలం భైరవునిపల్లి గ్రామానికి చెందిన సిపిఐ మండల కౌన్సిల్ సభ్యుడు కుంచెం బిక్షం శనివారం భైరవునిపల్లి గ్రామ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ కనకదుర్గ అమ్మవారి ఆలయంకు100 కిలో మీటర్ల వరకు చేపట్టిన పాదయాత్రను సిపిఐ గ్రామ కార్యదర్శి పోలంపల్లి నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శీనన్న గెలుపుతో దోపిడి పాలన పోవాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ఆ కోరిక నెరవేరాలంటే ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన ఓటును చేతి గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. శీనన్న గెలుపు కోసం కనకదుర్గమ్మను వేడుకునేందుకు ఈ పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భైరవునిపల్లి సర్పంచ్ పెద్దపాక గురవమ్మ ఎంపిటిసి మరికంటి ఉమారాణి, సిపిఐ కౌన్సిల్ సభ్యుడు కనకబండి సీతారాములు, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు గోళ్ళ శ్రీనివాస్, నాయకులు మరికంటి రమేష్, గండు సైదులు, ఆలేటి మహేష్, గోపి, ఉపేందర్, పెద్దబాక ముత్తయ్య, పోలంపల్లి శ్రీను, పెద్దపాక నాగరాజు మహిళలు పాల్గొన్నారు.

బృందా కారత్‌కు ఐద్వా ఘన స్వాగతం

నవతెలంగాణ-వైరాటౌన్



సిపిఐ(ఎం) వైరా అసెంబ్లీ అభ్యర్థి భూక్యా వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ శనివారం నిర్వహించిన రోడ్ షో సభలో పాల్గొన్న పార్టీ పోలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కారత్ తోపాటు అభ్యర్థి భూక్యా వీరభద్రం దంపతులను ఐద్వా వైరా పట్టణ, మండలం కమిటీల ఆధ్వర్యంలో పూల దండలు వేసి, ఐద్వా వైరా పట్టణ కార్యదర్శి గుడిమెట్ల రజిత స్వయంగా నూరు వరహాల పూలతో తయారు చేసిన బోకేలను ఇచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఐద్వా వైరా పట్టణ, రూరల్ నాయకులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ముదిగొండ

మండల కేంద్రమైన ముదిగొండ, రాఘవపురం, వెంకటాపురం, కట్టకూరు, గ్రామాల్లో మధిర నియోజకవర్గ సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పాలడుగు భాస్కర్ విజయాన్ని కాంక్షిస్తూ శనివారం పార్టీ శ్రేణులు ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం మాట్లాడుతూ మోసపూరితమైన వాగ్దానాలతో ఓట్ల కోసం ప్రజలను మాయ చేయడానికి వస్తున్న నాయకులను ఓడించి, అట్టడుగు వర్గాల సమస్యలపై అసెంబ్లీలో ప్రజల పక్షాన మాట్లాడే సిపిఐ(ఎం) అభ్యర్థి భాస్కర్‌కు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. పవిత్రమైన ఓటు హక్కును ప్రజా పోరాటాలు నిర్వహించే ఎర్ర జెండాకు ఓటు వేసి సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాలడుగు భాస్కర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని బట్టు పురుషోత్తం ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల నాయకులు మందరపు వెంకన్న, వేల్పుల భద్రయ్య, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మెట్టెల సతీష్, గుంజులూరి శ్రీను, పి. నాగరాజు, కుర్రి ఉపేందర్, ఉప్పు భాస్కర్, ఎన్.రాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు కూసుమంచి సభకు రానున్న మాణిక్ సర్కార్

బహిరంగ సభను జయప్రదం చేయండి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి యడవల్లి రమణారెడ్డి

నవతెలంగాణ-కూసుమంచి

నేడు కూసుమంచి కేంద్రంలో జరిగే బహిరంగ సభకు త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ రానున్నారని, ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి యడవల్లి రమణారెడ్డి శనివారం ఒక ప్రకటన తెలియజేశారు. ఆదివారం సాయంత్రం సాయంత్రం 6 గంటకు జరుగనున్న ఈ సభకు మేధావులు, సీపీఐ(ఎం) సభ్యులు, కార్యకర్తలు, ప్రజలు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



ఓటే మన హక్కు.. ఓటే మన ఆయుధం

సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు ర్యాలీ

నవతెలంగాణ-ఖమ్మం

నగరంలోని వీడియోస్ కాలనీలో సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు ఖమ్మం నగరంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని పాఠశాల డైరెక్టర్లు ఆర్‌వి. నాగేంద్రకుమార్, నీలిమా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు హక్కుపై అవగాహన కల్పించటం కోసం విద్యార్థులు చేసిన చిరు ప్రయత్నానికి ఖమ్మం నగరంలోని వివిధ కాలనీల ప్రజల నుంచి అపూర్వమైన స్పందన లభించిందని తెలిపారు. ఈ ర్యాలీలో విద్యార్థినీ, విద్యార్థులు ఇండ్లకు వెళ్లి ప్రజలకు ఓటు " హక్కుపై అవగాహన కల్పించారు. ఈ ర్యాలీలో పాఠశాల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి వివాహిత మృతి

నవతెలంగాణ-ఆళ్ళపల్లి

భార్యాభర్తల నడుమ మనస్పర్ధలు ఏర్పడి ఓ వివాహిత పురుగుల మందు తాగి బలవన్మరణానికి పాల్పడిన ఘటన ఆళ్ళపల్లి మండలంలో జరిగిందని స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సై ఈ.రతీష్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన ప్రసిల్ల అనే యువతికి గత కొన్ని నెలల క్రితం మండలంలోని తిర్లాపురం గ్రామానికి చెందిన జోగ విక్రం అనే యువకుడితో ప్రేమవివాహం జరిగింది. భార్యాభర్తల నడుమ మనస్పర్ధలు ఏర్పడి ప్రసిల్ల ఈనెల 18న క్రిమి సంహారక మందు తాగి బలవన్మరణానికి యత్నించగా కుటుంబ సభ్యులు విషయం గమనించి ఆళ్ళపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం రిఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించడంతో శనివారం ఉదయం మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. దాంతో మృతురాలి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ప్రసిల్ల తండ్రి ఫిర్యాదు మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ కేసు నమోదు చేసి పోస్ట్ మార్టం చేయించారు. అనంతరం అంత్యక్రియల నిమిత్తం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.



రూరల్‌లో కందాళ కుమార్తె ప్రచారం

నవతెలంగాణ-ఖమ్మం రూరల్

పాలేరు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఖమ్మం రూరల్ మండలం కస్నా తండాలో కందాళ ఉపేందర్‌రెడ్డి కుమార్తె దీపిక శనివారం ఇంటింటికీ తిరుగుతూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను, కందాళ వ్యక్తిగత సహాయ సహకారాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గెలిపిస్తే మీ వెన్నంటే ఉంటారని చెప్పారు.



మాది సంఘర్షణ యాత్ర..

మొదటిపేజీ తరువాయి

నుంచి వైరా వరకు రోడ్ షో బైక్ ర్యాలీ నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యతిథిగా బృందాకారత్ హజరైయ్యారు. ఈ సందర్భంగా సీపీఐ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకోసం పోరాటం చేసే సీపీఐ(ఎం)కి ఓట్లు వేయాలని కోరారు. ముందుగా సీపీఎం, ఐద్వా నాయకులు బృందాకారత్‌కి పూలమాలలతో బొకేలతో ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత సీపీఐ కార్యాలయాన్ని సందర్శించి సీపీఎం, సీపీఐ నాయకులు కార్యకర్తలతో కలిసి ఫోటోలు దిగారు. సీపీఎం అభ్యర్థికి ఎన్నికల ఖర్చు కోసం కొంతనగదును బృందాకారత్‌కి స్థానిక సీపీఐ నాయకులు అందించారు. అనంతరం వామపక్షాల ఐక్యత వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం తనికెళ్ళ నుంచి వైరా వరకు ఐదువందల మోటార్ సైకిల్ లతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కొణిజర్ల సెంటర్ లో సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్యారెంటీ లు లేని అభ్యర్థులను ఓడించి పోరాటాల పార్టీ సీపీఎం అభ్యర్థి భూక్యా వీరభద్రం ని గెలిపించి ప్రజస్వామ్యాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి క్రిష్ణ, మెరుగు సత్యనారాయణ, కొప్పుల క్రిష్ణయ్య, మండల కార్యదర్శి సీహెచ్ కుటుంబరావు, మంగా చెన్నారావు, అన్నారాపు వెంకటేశ్వర్లు, బోయినపల్లి శ్రీనివాస్ రావు, దోడ్డపనేని క్రిష్టార్జున్ రావు, చింతనిప్పు చలపతిరావు, కనపర్తి గిరి, వేముల సాంబ, ఐద్వా నాయకులు మెరుగు రమణ, తాళ్లపల్లి విజయ, విజయబాయి, మంగా కవిత, రజిత, దారాగాని రాములు, యాసా జగ్గారావు, జూలురుపాడు మండల కార్యదర్శి యాసా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సంఘీభావం తెలిపిన ఐలూ

ఎన్నికల ప్రచార కార్యక్రమానికి బృందాకారత్ వచ్చిన సందర్భంగా ఐలూ అద్వర్యంలో రోడ్ షోకి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో ఐలూ నాయకులు ఏడునూతల శ్రీనివాస్‌రావు, మందడలపు శ్రీనివాస్‌రావు, జక్కంపూడి నాగేశ్వరరావు, తన్నీరు పాపారావు, అన్నారాపు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.





అందరికీ రాజ్యాంగ ఫలాలు అందజేయడానికి న్యాయ సేవా సంస్థ కృషి

- ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ మహమ్మద్ అబ్దుల్ జావిద్ పాషా

నవతెలంగాణ-ఖమ్మం లీగల్

భారత రాజ్యాంగం ప్రసాదించిన హక్కులు అందరికీ న్యాయస్థానాల ద్వారా అందించడానికి 'ఉచిత న్యాయ సహాయం' ద్వారా న్యాయ సేవా సంస్థలు కృషి చేస్తున్నాయని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ మహమ్మద్ అబ్దుల్ జావిద్ పాషా అన్నారు. ఖమ్మంలోని మానేరు లా కాలేజీలో శనివారం న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం అంశంపై నిర్వహించిన సెమినార్లో ఆయన మాట్లాడారు. అందరికీ అందుబాటులో న్యాయం అనే దృక్పథంతో న్యాయ సేవా సంస్థలు పనిచేస్తున్నాయని, దేశంలో అధిక సంఖ్యలో ఉన్న మహిళలు, పిల్లలు షెడ్యూల్ కుల, షెడ్యూల్ తెగ వారు ఉచిత న్యాయ సహాయానికి అర్హులు అన్నారు. ప్రభుత్వ నిర్మాణం ఎలా ఉండాలి పరిపాలన ఎలా సాగాలనే విషయాలను రాజ్యాంగం నిర్దేశించిందని.. భారత రాజ్యాంగం తోనే మనందరికీ రక్షణ అని అన్నారు. భారత రాజ్యాంగం మరియు న్యాయ సేవా సంస్థల పై నిర్వహించిన వ్యాసరచన, వ్యక్తిత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ రావు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు తంగిరాల జయప్రకాష్, జి.రత్నాంబ, మమ్మద్ ఖాన్ పఠాన్, విజయ్ బాబు, శ్రీనివాసరావు, శ్రావణి, సీనియర్ న్యాయవాది నామవరపు శ్రీనివాస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర విస్తృత ప్రచారం

నవతెలంగాణ-తల్లాడ

తల్లాడ మండలంలో బీఆర్ఎస్ సత్తుపల్లి అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య శనివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. అంబేద్కర్ నగర్ గ్రామంలో ఎమ్మెల్యే, సండ్రకు అత్యధిక మెజార్టీ తీసుకుని వస్తానని మెజార్టీ రాకపోతే సర్పంచ్‌గా పోటీ చేయనంటూ సర్పంచ్ జొన్నలగడ్డ కిరణ్‌బాబు సంచలన ప్రకటన చేశారు. ఈ సందర్భంగా సండ్ర



మాట్లాడుతూ అంబేద్కర్ నగర్‌కు సంపూర్ణంగా దళిత బంధు ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

సండ్ర వెంటే మేము

బీఆర్ఎస్‌లో చేరిన ఆర్యవైశ్యులు

నవతెలంగాణ-కల్లూరు



సండ్ర వెంకటవీరయ్య వెంటే మేము ఉంటామని ఆర్యవైశ్యులు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుండి బీఆర్ఎస్ సత్తుపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో పార్టీ కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. శనివారం పట్టణంలో ప్రముఖ కాంగ్రెస్ నేత గుర్రం పెద్ద శ్రీనివాసరావు నివాస గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంకు ముఖ్య అతిథిగా సండ్ర వెంకట వీరయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా మీరు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు చూసి టిఆర్ఎస్ పార్టీలో చేరాలని నిర్ణయం తీసుకున్నామని వారు చెప్పడంతో ఆయన తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ వారిని సాధనంగా పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ ప్రముఖ నేత గుర్రం పెద్ద శ్రీనివాసరావు మాట్లాడుతూ పదేళ్ల కాలంలో చేసిన ప్రగతి అభివృద్ధిని చూసి పార్టీలో చేరమన్నారు. మా ఆర్యవైశ్యుల్ని గుర్తించి గ్రంథాలయ చైర్మన్, నీలాద్రి దేవస్థానం చైర్మన్, ఆత్మ కమిటీ చైర్మన్, సంతాన వేణుగోపాల స్వామి దేవస్థానం చైర్మన్ మొదలగు అనేకమైన కీలక పదవులు ఇచ్చి సముచిత స్థానం కల్పించిన అట్లాంటి గొప్ప నాయకుడు సండ్ర వెంకటవీరయ్య అని, ఆయన గెలుపు కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పాలెపు రామారావు, జడ్పిటిసి కట్టా అజయ్ కుమార్, కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్, మోటమర్రి ప్రభాకర్, శ్రీను, కంచర్ల పుల్లారావు, దూపికుంట్ల సుధీర్, గండి గోవర్ధన్, సంక సత్యనారాయణ, ఆర్యవైశ్య సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రోడ్ షోలో ప్రియాంక గాంధీ స్టెప్పులు

నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మం, పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థులు విజయాన్ని కాంక్షిస్తూ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ శనివారం ఖమ్మం లో రోడ్ షో నిర్వహించారు. తమ ప్రసంగాలు, ప్రచార కార్యక్రమాలతో ప్రజలకు చేరువయ్యేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. ఖమ్మం రోడ్ షోలో అగ్రనేత ప్రియాంక గాంధీ.. క్యాడర్లో జోష్ నింపేందుకు డ్యాన్స్ చేసి అలరించారు. ప్రచార రథంపై బంజారా మహిళలతో కలిసి ఆమె స్టెప్స్ వేశారు. కార్యకర్తల విజిల్స్, అరుపులతో ఆ ప్రాంతమంతా హోరెత్తింది.

హరిప్రియను గెలిపించాలని ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-కామేపల్లి

బీఆర్ఎస్ ఇల్లందు నియోజకవర్గ అభ్యర్థి బానోత్ హరిప్రియను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కామేపల్లి గ్రామశాఖ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు ఆంతోటి అచ్చయ్య, రాంధాస్‌నాయక్ మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గంలో బానోత్ హరిప్రియ అభివృద్ధి జరిగిందని, ఇంటి ముందు అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ ఫథకాలను చూసి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యానికి ఆక్సిజన్ ఓటు

నవతెలంగాణ-కారేపల్లి



ప్రజాస్వామ్యానికి ఓటు అక్సిజన్ వంటిదని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలం అన్నారు. శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓటుపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య మనుగడ ఓటుపై ఆధారపడి ఉందన్నారు. తమ తల్లిదండ్రులు, గ్రామస్తులను ఓటును వినియోగించుకునేలా చైతన్యం చేయాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ జయప్రకాశ్, అధ్యాపకులు మల్లిక, దుర్గాప్రసాద్, వనిత, రమ, లక్ష్మీనారాయణ, యాకయ్య, రాంబాబు, ఖాసీం, బాబురావు, కవిత, కృష్ణవేణి, పాషా, సుధీర్, సతీష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

ఖమ్మం : రఘునాథపాలెం మండలంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు శనివారం ఖమ్మంలోని తుమ్మల క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రఘునాథ పాలెం మండలం జీకే బంజర గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ వార్డ్ మెంబర్లు బోడ చిలకమ్మా, దొంగల మంగమ్మ గోడ హటీయ, భీమ, శ్రీను, నగేష్, లాల్ సింగ్, రాజా, లక్ష్మి దేవ్ సింగ్, రాముతో పాటు గ్రామానికి చెందిన 40 కుటుంబాలు రఘునాధపాలెం మండల ఎంపీపీ భూక్యా గౌరీ లాలు నాయక్ ఆధ్వర్యంలో తుమ్మల యుగంధర్ సమక్షంలో బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ లక్ష్మణ్, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

ఎన్నికల అధికారి వీపీ. గౌతమ్

నవతెలంగాణ-ఖమ్మం



ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనను ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విపి. గౌతమ్ హెచ్చరించారు. శుక్రవారం అర్ధరాత్రి స్వయంగా నగరంలో విస్తృత తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన నయాబజార్, వెంకటేశ్వర నగర్, బొక్కలగడ్డ, సారధినగర్, గొల్లబజార్, గాంధీచౌక్, చర్చి కాంపౌండ్, తుమ్మలగడ్డ, నిజాంపేట, జడ్పి సెంటర్‌లలో అనుమానిత ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. శుక్రవారం నగరంలో 3 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు తెలిపారు. నగరంలోని కొత్తగూడెం ప్రాంతం ఆర్య కలర్ జిరాక్స్ సెంటర్ వద్ద బిఆర్ఎస్ కార్యకర్త ఓటర్లకు డబ్బులు పంచుతుండగా ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ పట్టుకొని, ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు చెప్పారు. కస్బా బజార్ వద్ద బీఆర్ఎస్ కార్యకర్త రూ. 27,900 లు, ఓటర్ స్లిప్పులతో పంపిణీకి ఉండగా ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ పట్టుకొని ఖమ్మం 1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేశామన్నారు. ఖమ్మం రైల్వే స్టేషన్ ఎదురుగా పోలీస్ తనిఖీల్లో మహబూబాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓటర్ల పంపిణీకి తరలిస్తున్న రూ. 8 లక్షల 70 వేలను సీజ్ చేసి 1 టౌన్‌లో, కాంగ్రెస్ కార్యకర్తలపై ఖమ్మం 1 టౌన్‌లో ఎఫ్ఐఆర్ బుక్ చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా 23 ఎంసిసి టీములు, 17 ఎస్ఎస్టీ టీములు, 20 ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు ఏర్పాటు చేసి 24/7 నిరంతర నిఘా పెట్టినట్లు, 12 ఇంట్రాస్టేట్, 6 ఇంట్రాడిస్ట్రిక్ట్ చెక్ పోస్టులు ఏర్పాటుచేసి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. అక్రమ నగదు, మద్యం తరలింపుపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైనదని, దీనిని నోటుకు అమ్ముకోవద్దని, నైతికతతో ఓటువేసి, సామాజిక బాధ్యత అని తెలిపారు.

పోలింగ్ పై ఓపీవోలకు శిక్షణ

నవతెలంగాణ-సత్తుపల్లి

ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పోలింగ్ జరిగేందుకు ఓపీవో (అదర్ పోలింగ్ ఆఫీసర్)లకు సత్తుపల్లిలోని లక్ష్మీప్రసన్న ఫంక్షన్‌హాలులో శనివారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి అశోకచక్రవర్తి ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమం జరిగింది. ఓటర్లకు పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలింగ్ సక్రమంగా జరగడానికి ఈ శిక్షణను ఏర్పాటు చేసినట్లు రిటర్నింగ్ అధికారి అశోకచక్రవర్తి తెలిపారు. పోలింగ్ బూత్‌లో ఏర్పాటు చేసిన సిబ్బంది నలుగురిలో ఒకరు గుర్తింపు కార్డును పరిశీలిస్తారని, రెండోవ్యక్తి వేలికి సిరా రాస్తారని, మూడో అతను ఓటరు స్లిప్పును ఇవ్వగా నాలుగో అతను బ్యాలట్‌ను ఇవ్వడం జరుగుతుందని ఆర్‌వో తెలిపారు. వీరందరిని పర్యవేక్షించేందుకు పీవో ఒకరు ఉంటారన్నారు. ఎన్నికల విధులకు కేటాయించిన సిబ్బంది మొత్తం 29న స్థానిక జ్యోతి నిలయం స్కూలు వద్దకు ఉదయం 7గంటల కల్లా చేరుకోవాలని ఆర్‌వో తెలిపారు. వీ ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ జయరాం, ఎంఈవో రాములు, మున్సిపల్ కమిషనర్ కోడూరు సుజాత, తహసీల్దార్లు కూర్మా యేగేశ్వరరావు, సాంబశివుడు, శిక్షణ మాస్టర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటు హక్కుపై స్మార్ట్ కిడ్జ విద్యార్థులు ర్యాలీ

స్మార్ట్ కిడ్జ్‌లో ఓటు అవగాహన ర్యాలీ

నవతెలంగాణ-ఖమ్మం



నగరంలోని స్మార్ట్ కిడ్జ్ పాఠశాల చిన్నారులు శనివారం ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారు. పాఠశాల చిన్నారులు ఓటు ప్రాధాన్యతను వివరిస్తూ ప్లాకార్డులతో ఈ ర్యాలీ నిర్వహించారు. పాఠశాల నుంచి చిన్నారులు నిర్వహించిన ఈ ర్యాలీ నగర పురవీధులలో ఓటర్లకు అవగాహన కల్పించేలా ప్రదర్శన నిర్వహించారు. తొలుత పాఠశాల చిన్నారులు ఓటు ఆన్ నవంబర్ 30 అనే అక్షరాల ఆకారంలో కూర్చొని ప్రత్యేక ప్రదర్శన అందరిని విశేషంగా ఆకట్టుకుంది. ఈ ర్యాలీని ప్రారంభించిన పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ ఓటు వజ్రాయుధమని సమాజ గతిని మార్చే ఆయుధం ఓటు హక్కుకు ఉందన్నారు. ఈ నెల 30న జరిగే ఓట్ల పండుగలో ఓటర్లందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింత నిప్పు సుకన్య పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీ రామకృష్ణ విద్యాలయంలో ఎన్నికల నిర్వహణ విధానంపై అవగాహన



ఖమ్మంలో శ్రీ రామకృష్ణ విద్యాలయంలో విద్యార్థులకు ఓటు శక్తి, నైతిక ఓటింగ్ ఆవశ్యకత, ఎన్నికల నిర్వహణ విధానంపై అవగాహన కల్పించేందుకు శనివారం పాఠశాలలో ఎస్పీఎల్ ఎలక్షన్స్ నిర్వహించారు. వారం ముందుగానే అభ్యర్థులకు నామినేషన్ పత్రాలు ఇచ్చి, వాటిపై తల్లితండ్రుల అనుమతి తీసుకుని, అభ్యర్థులకు ఎన్నికల గుర్తులు ఇచ్చి, వారికీ ప్రచారానికి తగు సమయం కేటాయించి, శనివారం ఎన్నికలు సీక్రెట్ బ్యాలెట్ నిర్వహించి పిల్లలు వాళ్ళ పాఠశాల విద్యార్థి నాయకుడిని బాలురు, బాలికల విభాగాల్లో వేరు వేరుగా ఎన్నుకున్నారు. అనంతరం గెలిచిన వారికీ పాఠశాల అధ్యక్షుల వారిచే లీడర్ బాడ్జ్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు గోంగూర వెంకటేశ్వర్లు, పాఠశాల కమిటి సభ్యులు సురేఖ, పాఠశాల ప్రధానాచార్య సంతోష గౌతమ్, మాతాజీలు, ఆచార్యులు పాల్గొన్నారు.

కోరం కనకయ్య గెలుపు కోసం విస్తృత ప్రచారం

నవతెలంగాణ-కామేపల్లి : కామేపల్లి మండలం కొత్త లింగాల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఇల్లెందు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మాట్లాడుతూ కోరం కనకయ్య గెలుపును ఏ శక్తి అడ్డుకోలేదని అన్నారు. ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కొత్తలింగాల గ్రామశాఖ కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యకాస మండల కమిటీ సభ్యురాలు భర్త మృతి

నవతెలంగాణ-రఘునాథపాలెం



మండల పరిధిలోని కామంచికల్ గ్రామపంచాయతీలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యురాలు ఊడుగుల వెంకమ్మ భర్త ఊడుగుల వెంకటేశ్వర్లు గుండెపోటుతో శనివారం మరణించారు. విషయం తెలుసుకున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాపనేని వెంకటేశ్వర్లు ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో అన్నంతిని వీరయ్య, గండు లక్ష్మీనారాయణ, చెరుకూరు మురళి, చెరుకూరి వెంకట నరసయ్య, పల్లె నరసింహారావు, కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ నాయకుడు నిమ్మగడ్డ నగేష్ మృతి

నివాళులర్పించిన పొంగులేటి ప్రసాద్‌రెడ్డి

నవతెలంగాణ-నేలకొండపల్లి



నేలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, నేలకొండపల్లి గ్రామపంచాయతీ వార్డు సభ్యురాలు నిమ్మగడ్డ గౌరీ భర్త నిమ్మగడ్డ నగేష్(45) శనివారం మరణించారు. ఆయన గత కొద్ది రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద్‌రెడ్డి హుటాహుటిన అక్కడికి చేరుకొని నగేష్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగేష్ మరణం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తీరని లోటన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వార్డు సభ్యురాలు గౌరిని, ఆమె కుటుంబ సభ్యులను ఓదార్చారు. నగేష్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నెల్లూరు భద్రయ్య, ముత్తినేని వీరయ్య, వంగవీటి నాగేశ్వరరావు కొడాలి గోవిందరావు, వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

గొల్లగూడెంలో రూ.5 కోట్లతో అభివృద్ధి పనులు చేశాం

బీఆర్ఎస్ సత్తుపల్లి అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య

నవతెలంగాణ-తల్లాడ



మండలంలోని గొల్లగూడెం గ్రామంలోనే రూ. 5కోట్లతో అభివృద్ధి పనులు చేశామని బీఆర్ఎస్ సత్తుపల్లి నియోజకవర్గ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య తెలిపారు. శనివారం మండలంలోని మిట్టపల్లి, గొల్లగూడెం, మంగాపురం రెడ్డిగూడెం, పినపాక, కేశవాపురం, ముద్దునూరు, కుర్నవల్లి గ్రామాలలో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క గొల్లగూడెం గ్రామంలోనే ఐదు కోట్ల రూపాయలతో పలు అభివద్ధి పనులు చేపట్టానన్నారు. వాడవాడకు సిసి రోడ్లు, బిటి రోడ్లు, ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందించానన్నారు. 15 సంవత్సరాల క్రితం మన ఇంట్లో పెళ్ళి అయితే వచ్చిన రాజకీయ నాయకుడు లేడు, చావైతే వచ్చి పరామర్శించిన నాయకుడు లేడు... ఇప్పుడు ఎన్నికల అప్పుడు అందరూ క్యూ కట్టుకొని వస్తున్నారు. కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వమని టిడిపి అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్కడ చెప్పలేదు. చెప్పినట్టు చూపిస్తే నేను నా ప్రకటనను వెనక్కి తీసుకుంటా, టిడిపి ఓట్లు అడిగే హక్కు నాకు మాత్రమే ఉంది.15 సంవత్సరాలుగా టిడిపిని కాపాడుకున్న సామాన్య కార్యకర్తను నేను అన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తే ఆసరా 5000 చేస్తాం రైతుబంధు 16,000 చేస్తాం అర్హులైన ప్రతి ఒక్క మహిళకు నెలకు 3000 రూపాయలు ఇస్తాం ప్రతి ఇంటికి కేసీఆర్ బీమా కింద ఐదు లక్షలు బీమా కల్పిస్తాం. ఇవన్నీ గమనించి తమను దీవించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.



దళితులకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు టి.జ్యోతి

నవతెలంగాణ-తల్లాడ

దళితులకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి అంటూ సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు టి.జ్యోతి రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మండల పరిధిలోని మల్లవరం గ్రామంలో పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ అభ్యర్థి మాచర్ల భారతి ప్రచార సభ సేలం సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం రాత్రి నిర్వహించారు ఈ సభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న టి.జ్యోతి మాట్లాడుతూ బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలు అమలకు నోచుకోని పథకాలను ప్రజలకు ఎరగా చూపి ఓట్లు దండుకొని పబ్బం గడుపుకోవాలని ప్రయత్నిస్తున్నాయన్నారు. అభ్యర్థి మాచర్ల భారతి మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రతినిత్యం ప్రజల్లో ఉండే అభ్యర్థులను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ మాదినేని రమేష్, మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు షేక్ మస్తాన్, నల్లమోతు మోహన్ రావు, సత్తెనపల్లి నరేష్, శీలం పకీర్ అమ్మ, పులి వెంకట నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

డబ్బు రాజకీయాలను ఎదుర్కోవాలి

ప్రముఖ వైద్యులు డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్

నవతెలంగాణ- ఖమ్మం

డబ్బు రాజకీయాలను ఉమ్మడిగా అందరం కలిసి ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని ప్రముఖ వైద్యులు డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్ అన్నారు. శనివారం ఖమ్మంలోని మంచి కంటి భవన్లో 'ప్రజాస్వామ్యం-ఎన్నికలు-సీపీఐ(ఎం)' వైఖరి అనే అంశంపై సెమినార్ సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సెమినార్‌లో అయన మాట్లాడుతూ ఇండిపెండెంట్‌గా పోటీచేస్తున్న బరెలక్కకి పెరుగుతున్న మద్దతును చూసి ఇంకా ప్రజాతంత్ర వాదులు మిగిలి ఉన్నారని అనిపిస్తుందని ఆయన అన్నారు. ఈ శక్తులంటిని ఏకం చేసే కమ్యూనిస్ట్ పార్టీలు సీపీఎం ముందుకు వెళ్లాలని అన్నారు. బిజెపిని నిలువరించడంతో పాటు సీపీఎంను బతికించుకోవల్సిన అవసరం ఏర్పడిందనీ ఆయన అన్నారు. ప్రజాతంత్ర శక్తులను ఐక్యం చేయడం కోసం ప్రత్యమ్నాయ విధానాలను ముందుకు తీసుకెళ్ళాలనీ తెలిపారు. ఎన్నికలలో సీపీఎం గెలుపుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్ మాట్లాడుతూ ఎన్నికలలో పార్టీ గెలుపుకు పార్టీ కార్యకర్తలు చాలా బాగా కష్టపడి పనిచేస్తున్నారనీ, అనేక ఆటుపోట్లు ఉన్నా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ఎన్నికల్లో ప్రజలు గెలవాలి..ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

ప్రజా సమస్యలే ప్రధాన ఎజెండాగా పనిచేస్తాను

సీపీఐ(ఎం) వైరా అభ్యర్థి భూక్యా వీరభద్రం

నవతెలంగాణ-వైరాటౌన్



అక్రమంగా సంపాదించిన డబ్బుతో అవకాశవాద రాజకీయాలు చేస్తూ పదవుల కోసం జెండాలు మార్చే ఫిరాయింపుదారులను ఓడించాలని, ఎన్నికల్లో ప్రజలు గెలవాలని, ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలని, సిపిఐ(ఎం)కు ఓటు వేస్తే ప్రజాస్వామ్యం గెలుస్తుందని, ప్రజలు గెలుస్తారని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. శనివారం సిపిఐ(ఎం) వైరా అసెంబ్లీ అభ్యర్థి భూక్యా వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ పొలిట్ బ్యూరో సభ్యురాలు తనికెళ్ళ నుంచి వైరా వరకు కామ్రేడ్ బృందాకారత్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు అధ్యక్షతన జరిగిన సభలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ బోడేపూడి వెంకటేశ్వరరావు, కట్టా వెంకట నరసయ్య ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకువచ్చి రైతులు, కూలీలు, ప్రజలందరి సమస్యలను పరిష్కరించిన చరిత్ర ఉందని అన్నారు. వైరా నియోజకవర్గంలో మూడుసార్లు గెలిచిన ఎమ్మెల్యేలు ఒకే కారు ఎక్కి తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. పార్టీలు పిరాయించిన వాళ్ళకు ఓటేద్దామా ? గెలిచిన, ఓడిన సిపిఐ(ఎం) పార్టీలోనే ఉన్న అభ్యర్థికి ఓటేద్దామా అని చైతన్యవంతమైన వైరా ప్రజలు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. గ్యారెంటీ లేని వాళ్లను గెలిపిస్తే 6 గ్యారంటీలు అమలు చేస్తారా అని ప్రశ్నించారు. ప్రజా సమస్యల గురించి ప్రభుత్వాన్ని ప్రశ్నించే ధైర్యం, దమ్ము సిపిఐ(ఎం) పార్టీకి మాత్రమే ఉందని తెలిపారు. సాగర్ జలాలతో వైరా రిజర్వాయర్ నింపాలని, సాగునీటి కోసం, మద్దతు ధరల కోసం పోరాడుతున్న సిపిఐ(ఎం) గెలిపిస్తే గోదావరి, కృష్ణా జలాలు వైరా రిజర్వాయర్‌కు తీసుకువచ్చి పంటలు ఎండిపోకుండా రెండు పంటలు పండే విధంగా చూసే బాధ్యత సిపిఎం తీసుకుంటుందని అన్నారు. జిల్లా అభివృద్ధి కోసం పోరాడి సాగునీటి ప్రాజెక్టులు సాధించిన కమ్యూనిస్టులకు ఓట్లు వేస్తే బయట పోరాడుతామని, అసెంబ్లీలో మాట్లాడుతామని హామీ ఇచ్చారు. అసెంబ్లీలో మాట్లాడలేని వారికి, రోడ్లమీద పోరాటం చేయలేని వారికి ఓట్లు వేస్తే సమస్యలు పరిష్కారం కావని అన్నారు. చైతన్యవంతమైన వైరా ప్రజలు ఆలోచించి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పైన ఓట్లు వేయాలని, భూక్యా వీరభద్రంను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అభ్యర్థి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ ప్రజల సమస్యల పైన నిత్యం రాజీలేని పోరాటం చేస్తున్న తనను ప్రజలు ఆదరించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల గురించి ప్రభుత్వాన్ని ప్రశ్నించే ధమ్ము, ధైర్యం ఉందని, తనను గెలిపిస్తే ప్రజా సమస్యలే ప్రధాన ఎజెండాగా పనిచేస్తానని, ప్రజలందరి సమస్యల పరిష్కారానికి అసెంబ్లీలో మాట్లాడుతానని, బయట పోరాడుతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్, జిల్లా కమిటీ సభ్యులు పారుపల్లి ఝాన్సీ, తాళ్లపల్లి కృష్ణ, మెరుగు సత్యనారాయణ, సుంకర సుధాకర్, ప్రముఖ విద్యావేత్త ఐవీ రామణారావు, కొణిజర్ల, జూలూరుపాడు మండల కార్యదర్శులు చెరుకుపల్లి కుటుంబరావు, యాసా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పోరాటాల గడ్డలో కమ్యూనిస్టుల సత్తా చాటాలి

ఎర్ర రామయ్య వారసురాలుగా వచ్చా

సీపీఐ(ఎం) అభ్యర్థి మాచర్ల భారతి

నవతెలంగాణ-వేంసూరు




ఎర్ర రామయ్య వారసురాలుగా మీ ముందుకు వచ్చానని, పోరాటాల గడ్డలో కమ్యూనిస్టుల సత్తా చాటాలని సీపీఐ(ఎం) సత్తుపల్లి నియోజకవర్గ అభ్యర్థి మాచర్ల భారతి అన్నారు. శనివారం లింగపాలెం నుండి శంభుని గూడ వరకు ప్రచారాన్ని నిర్వహించారు. లింగపాలెంలో ఎర్ర రామయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రచారాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వివిధ గ్రామాల్లో జరిగిన సభల్లో మాచర్ల భారతి మాట్లాడుతూ కమ్యూనిస్టుల గడ్డ పోరాటాల చరిత్ర ఉన్న ఈ మండలంలో కమ్యూనిస్టుల సత్తా చాటాలని, నన్ను గెలిపిస్తే అసెంబ్లీలో మీ సమస్యలపై మాట్లాడే అవకాశం ఉంటుందని, పార్టీలు మారి డబ్బులకు అమ్ముడుపోయే నాయకులను గెలిపిస్తే మీ సమస్యలు పరిష్కారం కావని గుర్తు చేశారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్‌రావు మాట్లాడుతూ ఎర్ర రామయ్య ఈ ప్రాంతంలో భూమిలేని పేదలకు దళితులకు భూములు పంచిన చరిత్రను ఎవరు చరపలేరని అన్నారు ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు చేసి జైలు జీవితాలు సైతం అనుభవించిన చరిత్ర సిపిఎం అభ్యర్థి మాచర్ల భారతికి ఉందన్నారు ప్రజా సమస్యలపై పోరాడే వారిని గెలిపిస్తే మీ పక్షాన నిలిచే వారిని గెలిపించుకోవాలని అన్నారు. సీనియర్ నాయకులు అర్వేపల్లి గోపాల్‌రావు మాట్లాడుతూ గతంలో తమ్మినేని వీరభద్రం నేతృత్వంలో కందుకూరు దేవస్థాన భూములను పేదలకు దక్కేందుకు అనేక పోరాటాల ఫలితమే నేడు ఆ గ్రామస్తులు సాగు చేస్తున్నారని, ఆ పోరాటంలో 24 మందిపై కేసులు పెట్టి జైలు జీవితాన్ని అనుభవించిన సంఘటనలు గుర్తు చేశారు. పోరాటాల చరిత్ర కమ్యూనిస్టులకు దక్కుతుందని అన్నారు. మండల కార్యదర్శి అర్వపల్లి జగన్‌మోహన్‌రావు మాట్లాడుతూ అధికారాన్ని అనుభవిస్తూ సమస్యలను పట్టించుకోని వారికి ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెపాల్పన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రమేష్, మోరంపూడి పాండురంగారావు, కూలికపోగు సర్వేశ్వరరావు, సత్తుపల్లి పట్టణ కార్యదర్శి రావుల రాజబాబు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్, మోరంపూడి వెంకటేశ్వరరావు, కొత్త సత్యనారాయణ, గడిపర్తి మోహన్‌రావు, నాగేశ్వరరావు ఎర్ర వెంకటేశ్వరరావు, రావూరి రవి, గోపాలం, కంచర్ల నాగేష్, జాన్ రాణి, రుద్రమ్మ, కృష్ణా జిల్లా తిరువూరు ఏ కొండూరు కార్యదర్శులు బలగాని వెంకట్, పంతంగి శ్రీను, మాచర్ల గోపాల్ తదితరులు ఉన్నారు.

సత్తుపల్లి: ప్రశ్నించే గొంతును చట్టసభలకు పంపించాలని సత్తుపల్లి అసెంబ్లీ సీపీఐ(ఎం) అభ్యర్థి మాచర్ల భారతి ప్రజలను కోరారు. శనివారం మాచర్ల భారతి సత్తుపల్లిలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. బస్టాండ్ సెంటర్లలో ఉన్న హెూటళ్లు, టీ సెంటర్లలో ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు మోరంపూడి పాండురంగారావు, పట్టణ కార్యదర్శి రావుల రాజబాబు, కొలికపోగు సర్వేశ్వరరావు, రమేష్ పాల్గొన్నారు.

ప్రజలకు రక్షణగా నిలబడే కాంగ్రెస్‌ని గెలిపిద్దాం

మట్టా రాగమయి విజయాన్ని కాంక్షిస్తూ ప్రియాంకగాంధీ రోడ్‌షో

నవతెలంగాణ-కల్లూరు



తెలంగాణ ప్రజలు నోటుకు అమ్ముడు పోరని, ఆలోచించి ఓటు అనే ఆయుధంతో తమకు రక్షణ కల్పించే కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ అన్నారు. శనివారం సిపిఐ, తెలుగుదేశం బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి మట్ట రాగమయి విజయాన్ని కాంక్షిస్తూ కల్లూరు పట్టణంలో రోడ్ షో నిర్వహించారు. స్థానిక షుగర్ ఫ్యాక్టరీ సమీపంలో హెలికాప్టర్ దిగి కల్లూరు పట్టణ సెంటర్ వరకు రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ సెంటర్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె ప్రసంగించారు. "మా నాయనమ్మను మాజీ ప్రధాని ఇందిరాగాంధీని తెలంగాణ ప్రజలు ఒకసారి ఓడించారు... అప్పుడు నేను వారి మీద నీకు కోపం లేదా అని అడిగితే వారి నేర్పిన పాఠాలు నేర్చుకుంటానని అని సమాధానం చెప్పారని అలాంటి నాయకురాలనే ఆలోచించి ఓడించారంటే తెలంగాణ ప్రజలు ఎంత చైతన్యవంతులో అర్థమవుతుంది" అన్నారు. తెలంగాణ వచ్చిన దగ్గర నుండి కెసిఆర్ అధికారం చేపట్టి కుటుంబ పాలనకే ఎక్కువ అవకాశం ఇచ్చారన్నారు. ఎంతమందో యువకులు బలిదానం చేసి తెలంగాణ తెచ్చుకుంటే వారి కుటుంబాలను పట్టించుకోలేదని ఆరోపించారు. రుణమాఫీ, దళిత బంధు ఇలా ఏ ఒక్క పథకం కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. ప్రజల మనిషి మట్టారాగమయిని అధిక మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటుకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సత్తుపల్లి నియోజకవర్గ అభ్యర్థి మట్ట రాగమయ, మట్టా దయానంద్, నున్న రామకృష్ణ, సిపిఐ నాయకులు దండు ఆదినారాయణ, తెలుగుదేశం నాయకులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



ప్రజలను ప్రలోభాలకు గురిచేయకుండా...

నాపై గెలిచే దమ్ముందా..!

- బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులకు సవాల్
- సీపీఐ(ఎం) అభ్యర్థి యర్రా శ్రీకాంత్ విస్తృత ప్రచారం

నవతెలంగాణ - ఖమ్మంకార్పొరేషన్



ప్రజలను ప్రలోభాలకు గురిచేయకుండా నాపై గెలిచే దమ్ము బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులకు ఉందా అని సీపీఐ(ఎం) అభ్యర్థి యర్రా శ్రీకాంత్ ప్రత్యర్థులకు సవాల్ విసిరారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 41, 42, 48వ డివిజన్లలో యర్రా శ్రీకాంత్ శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు ఓటమి భయంతో ప్రజలకు ఓటుకి నోటు ఇచ్చి అక్రమ మార్గంలో గెలవాలని చూస్తున్నారని విమర్శించారు. ఖమ్మంలో సీపీఐ(ఎం) అనేక సమస్యలపై పోరాటాలు చేసిందన్నారు. ఈ రెండు పార్టీలు ఏనాడైన రోడ్ల మీదకు వచ్చాయా అని ప్రశ్నించారు. మామిళ్ళగుడెం అండర్ రైల్వే బ్రిడ్జి, కొత్త బస్టాండ్ నిర్మాణంలో అవినీతి, రోడ్లు, డ్రైనేజీ అనేక రకాల సమస్యలపై నిరంతరం పోరాడింది సీపీఎం మాత్రమే అన్నారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓటేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్, టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, సిపిఎం నాయకులు జిల్లా ఉపేందర్, వెంకన్న, బేబీ, వీరభద్రం, హుస్సేన్, నాయకులు నాగరాజు, రమేష్, బిక్షం, సాగర్ తదితరులు పాల్గొన్నారు. .

పువ్వాడ అజయ్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఖమ్మం



ఖమ్మం నగరం 14వ డివిజన్‌లో శనివారం బీఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పువ్వాడకు స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికి, హారతులు ఇచ్చి బొట్లు పెట్టి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం అభివృద్ధి చూసి నాకు ఓటు వేయాలని కోరారు. మీ డివిజన్‌లో జరిగిన అభివృద్ధి గతంలో ఎప్పుడైన జరిగిందా అని ప్రశ్నించారు. వెతికి వెతికి మరీ అన్ని రోడ్లు సీసీ రోడ్లు చేసా.. వేయడానికి రోడ్లు కూడా లేవు.. పని చేసే వారిని ప్రోత్సహించాలని కోరారు. అభివృద్ధి ఉంటే అజయ్ అన్నను మళ్ళీ గెలిపించాలని, దాంతో మరింత అభివృద్ధి చేసి మీకు చూపిస్తా అని పేర్కొన్నారు. స్థానిక అభ్యర్థిని ఆదరించాలని, సత్తుపల్లి నుండి వచ్చి ఇక్కడ పోటీ చేస్తున్న వ్యక్తులను గెలిపిస్తే మీకు కనిపించడు అని గుర్తు చేశారు. బ్యాలెట్‌లో మొదటి గుర్తు కారు గుర్తుపై ఓట్ వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

కరుణాకర్‌ను పరామర్శించిన పువ్వాడ

ఖమ్మం నగరంలో వైఎస్సార్ నగర్ కాలనీకి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త వైఎస్ఆర్ కాలనీ విసనేపల్లి కరుణాకర్ ప్రమాదవశాత్తు కింద పడి గాయపడి మమత ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కరుణాకర్‌ను బీఆర్ఎస్ ఖమ్మం అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ శనివారం పరామర్శించారు. వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఖర్చుతో నిమిత్తం లేకుండా ఉచితంగా అన్ని వైద్య చికిత్సలు నిర్వహించాలని ఆసుపత్రి వైద్యులను ఆదేశించారు. పూర్తిగా కొలుకునే వరకు మంచి వైద్యం అందించాలని, త్వరగా కోలుకుని సాధారణ స్థితికి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాటా సత్యనారాయణ బాబ్జీ, నాయకులు గొల్లపూడి రాంప్రసాద్, మోహన్, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి మైనార్టీ నాయకులు అక్రం అలీ



ఖమ్మంకార్పొరేషన్ : ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక 38వ డివిజన్ నుండి కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు సయ్యిద్ అక్రం అలీ బిఆర్ఎస్ నాయకుడు ఇస్సాక్ అధ్వర్యంలో ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ సమక్షంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఖమర్, షౌకత్ అలీ, చోటు, తాజ్‌ఉద్దీన్, పాన్ షాప్ అసోసియేషన్ నాయకులు కాఫీల్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలతో మధిర నియోజకవర్గం విలయతాండవం

- డబ్బు సంచులతో వస్తున్న భట్టి, కమల్‌రాజులను ఓడించండి
- ప్రజలు ఆలోచించి ఓటేయండి
- సీపీఐ(ఎం) మధిర అభ్యర్థి పాలడుగు భాస్కర్

నవతెలంగాణ - బోనకల్



మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు ఐదు సంవత్సరాల పరిపాలనలో మధిర నియోజకవర్గం సమస్యలతో విలయతాండవం చేస్తుందని సీపీఐ(ఎం) మధిర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పాలడుగు భాస్కర్ విమర్శించారు. మండల పరిధిలోని పెద్ద బీరవల్లి గ్రామంలో శనివారం రాత్రి ఎన్నికల ప్రచారాన్ని పాలడుగు భాస్కర్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాలడుగు భాస్కర్‌కు గ్రామ పొలిమేరలో పూలవర్షంతో గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో రోడ్లపై నూనె పోసి మరల ఎత్తుకోవచ్చునని ప్రచారం చేశారని, ఒక్కసారి మధిర నియోజకవర్గంలో రోడ్లు చూస్తే కేసీఆర్‌కు మైండ్ పనిచేయకుండా పోతుందన్నారు. మధిర నియోజకవర్గంలో రోడ్లన్నీ గుంతలు, కంకరమయ్యామన్నారు. గతంలో ఎమ్మెల్యేగా గెలిచిన మల్లు భట్టి విక్రమార్క, జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఉన్న లింగాల కమల్ రాజు మధిర నియోజకవర్గ అభివృద్ధి గురించి ఏనాడూ పట్టించుకోలేదని ఘాటుగా విమర్శించారు. కాని ఈ ఎన్నికలలో గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని మల్లు భట్టి విక్రమార్క, లింగాల కమల్ రాజు ప్రజలను మరల మోసం చేస్తున్నారని, వారి మాయ, మోసపు మాటలను నమ్మవద్దని కోరారు. బోనకల్ - ఖమ్మం ప్రధాన రహదారి చూస్తే కేసీఆర్ బాగోతం బయటపడుతుందన్నారు. తాను మోసం చేయడానికి పోటీ చేయటం లేదని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నియోజకవర్గ అభివద్ధి కోసం వచ్చానన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు రాత్రి సమయంలో రహస్య ఒప్పందాలు చేసుకుంటున్నారని, తెల్లవారిసరికే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో, కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ లోకి వలసలు పోతున్నారన్నారని, వారి ఒప్పందంలో భాగంగానే ఈ చేరికలు జరుగుతున్నాయని, ప్రజలు వాస్తవాలు గ్రహించాలని ఆయన కోరారు. గ్రామాలలో ఇంటింటి ప్రచారానికి ఎవరు రాకపోవడంతో రోజుకు 300 రూపాయల కూలీ ఇచ్చి భట్టి, లింగాల కమల్‌రాజులు ప్రచారం చేయించుకుంటున్నారన్నారు. కాని నేను ప్రచారం ప్రారంభించిన దగ్గర నుంచి ఒక్క పైసా ఎవరికి ఇవ్వలేదని, కాని ప్రజల నుంచి విశేష ఆదరణ, మద్దతు లభిస్తుందన్నారు. గ్రామాలలో కూడా సిపిఎం నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు, సానుభూతిపరులు, అభిమానులు తన విజయం కోసం సొంతంగా ప్రచారం నిర్వహిస్తున్నారన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు, పెద్దబీరువల్లి సర్పంచ్ ఆళ్ల పుల్లమ్మ, ఎంపీటీసీ కర్లకుంట దేవమని, సిపిఎం మండల కమిటీ సభ్యులు పెద్దపోలు కోటేశ్వరరావు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మధిర: మడుపల్లిలో పాలడుగు భాస్కర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మడుపల్లి గ్రామ ప్రజలు కార్యకర్తలు సానుభూతిపరులు పూల మాలలు వేసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. తరువాత జరిగినటువంటి సభలో పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ మడుపల్లి గ్రామాన్ని మున్సిపాలిటీలో కలిపి కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ద్రోహం చేసిందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ మడుపల్లిని మున్సిపాలిటీలో కలపటానికి సహకరించిందని చెప్పారు. తర్వాత ప్రజలు బాధలు పెరిగినవి తప్ప అభివృద్ధి ఏమీ జరగలేదన్నారు. మడుపల్లి గ్రామ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి అనేక పోరాటాలు నిర్వహించినటువంటి సిపిఎంకి ఓటేసి తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు పుచ్చకాయల అప్పారావు, పుచ్చకాయల కిషోర్, అప్పన శ్రీను, శాఖ కార్యదర్శి నాగేశ్వరరావు, కృష్ణకుమారి, సాది వెంకట రావమ్మా, మధిర సీపీఎం పట్టణ కార్యదర్శి ఫణీంద్ర కుమారి, మధిర మండల కార్యదర్శి సైదులు, ఖమ్మం జిల్లా డివైఎఫ్ఐ అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్, వ్యకాస జిల్లా నాయకులు తేలప్రోలు రాధాకృష్ణ, మధిర పట్టణ నాయకులు పలికంటి వెల్సన్ కృష్ణ, తుమ్మవరపు రాములు, టీ.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

శీనన్నను భారీ మెజారిటీతో గెలిపించుకుందాం..

కాంగ్రెస్ నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పిలుపు

నవతెలంగాణ-నేలకొండపల్లి



30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో నిరంకుశ బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెబుతారని, రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్‌రెడ్డి అన్నారు. పాలేరు కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ శనివారం రాత్రి మోటాపురం, బద్దుతండా, పెద్దతండా, బిలియాతండా, అజ్మీర తండాల్లో గడపగడపకూ వెళ్లి హస్తం గుర్తుకు ఓటెయ్యాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు ఇందిరమ్మ రాజ్యంలోనే సంక్షేమం అందుతుందని తెలిపారు. మీ శీనన్న అందరికీ అందుబాటులో ఉంటారని వివరించారు. పొంగులేటి శీనన్న భారీ మెజారిటీని కాంక్షిస్తూ టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రసాద్ రెడ్డితో కలిసి ప్రచారం చేశారు.

ఆర్యవైశ్యుల గౌరవాన్ని జిల్లాస్థాయిలో రెట్టింపు చేశాం

- వాసవీమాత ఆలయానికి స్థలాన్ని కేటాయిస్తా
- బీఆర్ఎస్ సత్తుపల్లి అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య
- బీఆర్ఎస్ ప్రభుత్వంలో వైశ్యులకు సముచిత స్థానం
- రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్థసారథిరెడ్డి
- సత్తుపల్లిలో ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-సత్తుపల్లి



ఆర్యవైశ్యులకు గుర్తింపుతెచ్చే పదవులు ఇచ్చి జిల్లాస్థాయిలో వైశ్యుల గౌరవాన్ని రెట్టింపు చేశామని బీఆర్ఎస్ సత్తుపల్లి అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య అన్నారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఎంపీ డాక్టర్ బండి పార్థసారధిరెడ్డితో కలిసి ఆర్యవైశ్యులతో సండ్ర శనివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సండ్ర మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు ఇచ్చిన మాటకోసం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్‌గా కొనసాగుతున్న మిత్రుడిని సైతం రాజీనామా చేయించి సత్తుపల్లికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖుడైన కొత్తూరు ఉమామహేశ్వరరావు ఆ పదవిని ఇచ్చి గౌరవించడం జరిగిందన్నారు. ఇదే క్రమంలో నియోజకవర్గస్థాయి ఆత్మ కమిటీ చైర్మెన్ పదవిని కూడా ఆర్యవైశ్య సామాజికవర్గానికి చెందిన వనమా శ్రీనివాసుదేవరావుకు ఇవ్వడం జరిగిందన్నారు. ఆర్యవైశ్యుల కులదైవమైన వాసవీమాతా ఆలయ నిర్మాణానికి స్థలాన్ని కేటాయిస్తామన్నారు. మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కాగానే సత్తుపల్లిని జిల్లాగా చేయించే బాధ్యతను తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆర్యవైశ్యులపై గతంలో సాగిన మాదిరిగా ఈ 15 యేండ్ల కాలంలో ఎవరిపైనా ఏ రకమైన వేధింపులకు పాల్పడకుండా వారి వ్యాపారాలు సాఫీగా సాగేలా కృషి చేశామన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆర్యవైశ్యులకు సముచిత స్థానం

ఎంపీ డాక్టర్ బండి పార్థసారథిరెడ్డి

బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించిందని ఎంపీ డాక్టర్ బండి పార్థసారధిరెడ్డి అన్నారు. ఆర్యవైశ్యులకు వచ్చినన్ని పదవులు గత ప్రభుత్వాల హయాంలో రాలేదన్నారు. వాసవీమాతా ఆలయ నిర్మాణానికి ఆర్థిక చేయూతను అందిస్తానని బండి ప్రకటించారు. ప్రజల సంక్షేమాభివృద్ధిని కోరుకొనే సండ్ర వెంకటవీరయ్యను గెలిపించాలని డాక్టర్ బండి ఆర్యవైశ్యులను కోరారు. తాను రాజకీయాల్లోకి వచ్చిన స్వల్పకాలంలోనే ప్రజల సమస్యలను గుర్తించడం జరిగిందని, వాటి పరిష్కారానికి తప్పకుండా కృషిచేస్తామన్నారు. ఇప్పటికే సత్తుపల్లిలో సొంత నిధులతో బ్రిటిష్ తరహా లైబ్రరీ నిర్మాణం జరిగి ప్రారంభానికి సిద్ధంగా ఉందని తెలిపారు. రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన లైబ్రరీగా సత్తుపల్లి లైబ్రరీని తీర్చిదిద్దుతామన్నారు. కారు గుర్తుపై ఓట్లేసి నాలుగోసారి సండ్రను అసెంబ్లీకి పంపించాలని ఈ సందర్భంగా బండి కోరారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆత్మ చైర్మెన్ వనమా శ్రీనివాసుదేవరావు, బీఆర్ఎస్ నాయకులు కొండూరు సుధాకర్, నడిపల్లి రాధాకృష్ణ, మల్లూరు అంకమరాజు, గుండు ఉమామహేశ్వరరావు, రేపాకుల శ్రీనివాసరావు, మల్లూరు సూర్యనారాయణ, కొరిపల్లి రాంబాబు పాల్గొన్నారు.

c m y k

2024 పార్లమెంట్లో ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే లక్ష్యం

- గెలుపోటములతో సంబంధం లేకుండా నిరంతరం పోరాటం చేసేది సీపీఐ(ఎం) మాత్రమే..





నవతెలంగాణ-మణుగూరు

2024 పార్లమెంట్ ఎన్నికల్లో ఫాసిస్ట్ బీజేపీని ఓడించడమే లక్ష్యంగా సీపీఐ(ఎం) పనిచేస్తుందని త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ అన్నారు. అదేవిధంగా ప్రస్తుతం దేశంలో మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మిజోరం, రాజస్థాన్ రాష్ట్రాల్లో జరుగుతున్న ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే లక్ష్యంగా పార్టీ పనిచేస్తోందని చెప్పారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు సీపీఐ(ఎం) కార్యాలయంలో జరిగిన పినపాక నియోజకవర్గం జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ మతోన్మాద ఫాసిస్ట్ శక్తులకు వ్యతిరేకంగా వామపక్ష లౌకిక ప్రజాతంత్ర విధానాలు కలిగిన పార్టీలను ఏకం చేసేందుకే వామపక్షాలు పని చేస్తున్నాయని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలలో గెలుపోటములు సహజంగానే ఉంటాయ కానీ కమ్యూనిస్టులు నిరంతరం పేదలు, కార్మికులు, కర్షకుల తరుపున పోరాడుతూనే ఉంటారన్నారు. వామపక్షాలను ప్రజల పక్షాన చట్టసభలకు పంపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ 50 సంవత్సరాల కాలంలో అధికారంలో ఉండి భూస్వాములు జాతీయ బూర్జువాలు గుప్తా పెట్టుబడిదారుల కోసం పని చేశాయని అన్నారు. కాంగ్రెస్ తప్పిదాల వలన దేశంలో ఎస్సీలు, ఎస్టీలు, ఓబీసీ, మైనార్టీ, మహిళ, విద్యార్థి యువజనలు అణిచివేతకు గురయ్యారని అన్నారు. కాంగ్రెస్ వైఫల్యాల కారణంగానే బీజేపీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ప్రస్తుతం దేశంలో చట్ట సభలలో, సభల బయట బీజేపీ వ్యతిరేకంగా పోరాటాలు చేసేది సీపీఐ(ఎం) మాత్రమే అన్నారు. దేశంలో ప్రజా సమస్యలపై పోరాటం చేసేది సీపీఐ(ఎం) ఒకటే అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ సింగిల్ గానే పోటీ చేస్తున్నాయని సీపీఐ(ఎం) కూడా ఒంటరిగా పోటీ చేస్తుందని అన్నారు. ప్రజలు సీపీఐ(ఎం)కి ఓట్లు వేసి గెలిపించి ప్రజా సమస్యల పరిష్కారానికి అసెంబ్లీకి పంపించాలని కోరారు.

వామపక్ష ప్రజాతంత్ర శక్తులకు సీపీఐ(ఎం) మద్దతు :

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్

రావు వామపక్ష ప్రజాతంత్ర శక్తులకే సీపీఐ(ఎం) మద్దతు ఇస్తుందని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. పినపాక నియోజకవర్గం లో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మద్దతు ఇస్తుందన్నారు అభ్యర్థి ఈసం కష్ణ కత్తెర గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏజీ రమేష్ జిల్లా కమిటీ సభ్యులు గద్దల శ్రీనివాసరావు మణుగూరు పినపాక అశ్వాపురం బూర్గంపాడు కరక గూడెం మండలాల కార్యదర్శులు రాములు పి నరసింహారావు కొమరం కాంతారావు మండల కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న టీవీ ఎంవి ప్రసాద్, ఉపతల నరసింహారావు, పిట్టల నాగమణి, బొల్లం రాజు, నంద ఈశ్వరరావు, మడి నరసింహారావు, దండి రాములు, తదితరులు పాల్గొన్నారు.



ప్రశ్నించే గొంతుక పుల్లయ్యను గెలిపించండి

- మిడియం బాబురావు

నవతెలంగాణ-దుమ్ముగూడెం

భద్రాచలం నియోజకవర్గ ప్రజలకు ఉపయోగపడే చట్టాలు జీవోలపై ప్రశ్నించే గొంతుక సీపీఐ (ఎం) పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్యను సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎంపీ డాక్టర్ మీడియం బాబురావు అన్నారు. ఈ నెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య విజయాన్ని కాంక్షిస్తూ శనివారం చిన్న నల్లబల్లి, కాశీ నగరం, రామచంద్రపురం, కె.వీరభద్రపురం, జెడ్ వీరభద్రపురం, మంగువయిబాడవ, పెద్ద నలబల్లి, రాయగట్టు తదితర గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియం బాబురావు మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన సీపీఐ (ఎం) పార్టీ అనేక ఉద్యమ పోరాటలు నిర్వహించిందని అన్నారు. కమ్యూనిస్టు ప్రజా ప్రతినిధులు, ప్రజా సమస్యలు పరిష్కారం కోసం ప్రజల తరపున చట్టసభల్లో ప్రశ్నిస్తారని కారం పుల్లయ్య గెలిస్తే అనునిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల కోసం పనిచేస్తారన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు యలమంచి రవికుమార్, జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, సర్పంచ్‌లు పూనెం కనకదుర్గ, మీడియం జయ, నాయకులు జోగారావు, మడకం మహేందర్, పూనం శీలవకుమార్, శ్రీనుబాబు, బైరెడ్డి సతీష్, లక్ష్మయ్య, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీరందిస్తా

- పరిశ్రమలు నెలకొల్పి నిరుద్యోగ సమస్య తీరుస్తా
- విస్తృత ప్రచారంలో సీపీఐ(ఎం) అభ్యర్థి దుగ్గి కృష్ణ

నవతెలంగాణ-ఇల్లందు

సీతారామ ప్రాజెక్ట్ ద్వారా సాగునీరందిస్తానని, పరిశ్రమలు నెలకొల్పి నిరుద్యోగల సమస్య పరిస్కరిస్తానని సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి దుగ్గి కృష్ణ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా శనివారం మండలంలో పార్టీ ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మండలంలోని రొంపేడు, కొమరారం, పోలారం, బొంబాయి తండా, మర్రిగూడెం, ఎల్లపురం, మాణిక్యారం, మసీవాగు, సుదీమల్ల, పూబెల్లి, రాగబోయిన గూడెం, వీరపురంలో వరి కళ్లెం వద్ద వ్యవసాయ పనులు చేస్తూ వ్యవసాయ కూలిలను ఓట్లు అభ్యర్థించారు. ఎల్లపురంలో హమాలీలను కలిసి హమాలీ కోసం వారి సమస్యల పరిష్కారం కోసం పార్టీ చేసిన పోరాటాలను గుర్తు చేస్తూ తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్టాడారు. నియోజకవర్గంలో గెలిచిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు అభివృద్ధిని విస్మరించి స్వంత ప్రయోజనాల కోసం పార్టీల రంగులు మార్చుకుంటూ వచ్చారని అన్నారు. ఇల్లందు అభివృద్ధి కోసం సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి సీపీఐ(ఎం) గెలిపించాలని దుగ్గి కృష్ణ ఓటర్లను కోరారు. ఈ ప్రచారంలో వజ్జ, సురేష్, కొడెం బోస్, మోలుగు శ్రీను, శాంతయ్య, నాగేందర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్‌ను ఓడించండి : కృష్ణ

బయ్యారం : ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఒకరినొకడు విమర్శించుకునే బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒకే రకమైన విధానాలను అనుసరిస్తూ ప్రజలను దోచుకుని ఎన్నికల్లో వందల కోట్లు కుమ్మరిస్తున్నారని, వీరిందని ఓడించి నిరంతరం ప్రజా సమస్యల పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థి దుగ్గి కృష్ణను గెలిపించాలని పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మండ రాజన్న అన్నారు. శనివారం మండలంలోని ఇసుకమేది, మిరియాలపేంట, నర్సాతండా గ్రామపంచాయతీలలో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దుగ్గి కృష్ణ ప్రచారం నిర్వహించారు. మండల కార్యదర్శి నంబూరి మధు, సీనియర్ నాయకులు మెరుగు వెంకన్న, రైతు సంఘం మండల కార్యదర్శి తిరుపతిరావు, సిఐటియూ మండల కార్యదర్శి వెంకన్న, మోహన్, రమేష్ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్ధులను అసెంబ్లీకి పంపండి

- జిల్లా నాయకులు పుల్లయ్య





నవతెలంగాణ-అశ్వారావుపేట

చేతి వృత్తులు, వీధి వర్తకులకు అండగా ఉండేది సీపీఐ(ఎం), అనుబంధ సంఘాలు మాత్రమేఅని, వీరికి అండగా, వీరి సమస్యలు పై మాట్లాడేందుకు ప్రజా సంఘాలు బలపరిచిన సీపీఐ(ఎం) అభ్యర్థి అర్జున్ రావును గెలిపించిన అసెంబ్లీ పంపాలని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య అన్నారు. శనివారం నియోజక వర్గం కేంద్రం అయిన అశ్వారావుపేట పట్టణంలోని వ్యాపార, వర్తక సముదాయాలలో అర్జున్ రావు విజయాన్ని కాంక్షిస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చెప్పులు కుట్టే వారు, కూరగాయల వ్యాపారులు, పండ్లు దుకాణాలు యజమానులను, వస్త్ర వ్యాపారులను అభ్యర్థి అర్జున్ రావు స్వయంగా కలిసి ఓటు అభ్యర్థించారు. చీటికి మాటికి పార్టీలు మార్చే వారికి ఓటు వేయడంతో నష్ట పోతున్నామని, ఈ సారి కమ్యునిస్టు అభ్యర్ధులను గెలిపించడం సరైన విధానం అని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు చిరంజీవి, మండల కమిటీ సభ్యులు సోడెం ప్రసాద్, మడిపల్లి వెంకటేశ్వరరావు, తగరం జగన్నాధం, నిర్మల, నారం వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీ పథకాలపై విస్తృత ప్రచారం

- కోరం కనకయ్యను గెలిపించండి

నవతెలంగాణ-టేకులపల్లి



మండలంలో ఇల్లెందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య గెలుపు కోసం టేకులపల్లి, బర్లగూడెం, కొప్పురాయి, బోడు, ఆర్.సీ పేట, మొక్కం పాడు, ఎర్రాయిగూడెం, పెట్రాం చెలక, బద్దుతండా, కుంటల్ల, చుక్కాల బోడు, తడికల పూడి, తావుర్యా తండా గ్రామ పంచాయతీల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమం శనివారం నిర్వహించారు. బీఆర్ఎస్ నేతలకు అసత్య ప్రచారాలు చేయడంలో ఉన్న శ్రద్ధ అభివృద్ధిలో లేదని, కేసీఆర్ పాలనలో మారుమూల ప్రాంతాలు ఇంకా వెనకబాటుకు గురయ్యాయని నాయకులు అన్నారు. అభివృద్ధి అంటే గ్రామాల్లో ఎన్నో ఏండ్లుగా ఉన్నటువంటి భారీ వృక్షాలను తొలగించి నిరుపయోగమైన మొక్కలు నాటి హరితహారంతో కోట్ల రూపాయల అవినీతి చేశారని, మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతీ ఇంటికీ తాగునీరు అందిస్తున్నామని మాయమాటలు చెప్పే అధికార పార్టీ నేతలకు గిరిజన తండాల్లో, ఆదివాసీ గుడాల్లో నేటికీ నీటికోసం మహిళలు పడుతున్న అవస్థలు మీ కంటికి కనిపించట్లేదా అని ప్రశ్నించారు. మండలంలో గల కోయగూడెం మెగా ఓసీలో కోట్ల రూపాయల దందాలు చేస్తూ పేదల కడుపు కొడుతున్న చోటా మోటా నాయకులపై రానున్న రోజుల్లో చర్యలు తప్పవని తీవ్రంగా హెచ్చరించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో డబ్బు సంచులతో గ్రామాల్లోకి వస్తున్న బీఆర్ఎస్ నాయకుల మోసపూరిత హామీల వలలో పడకుండా ఈనెల 30న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుపై మీ అమూల్యమైన ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

c m y k

రేగా సతీమణి ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-ఆళ్ళపల్లి



మండల పరిధిలోని సుద్దరేవు గ్రామస్తులతో నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు సతీమణి సుధారాణి శనివారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా పార్టీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలు కుటుంబాలు పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా సుధారాణి మాట్లాడుతూ.. అన్ని రంగాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న బీఆర్ఎస్ పార్టీని రానున్న ఎన్నికల్లో గెలిపించాలని ఓటర్లను కోరారు. అనంతరం మర్కోడు పలువురు మహిళలు సుధారాణిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాయం నర్సింహారావు, షేక్ బాబా, ఎంపీపీ కోండ్రు మంజు భార్గవి, సర్పంచ్‌లు శంకర్ బాబు, నర్సింహారావు, వెంకట నారాయణ, కేవీఆర్, వేమూరి రాంబాబు, ఆరీఫ్, వేమూరి సత్యం, తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలు... ప్రజా సంక్షేమం కాంగ్రెస్ కే సాధ్యం

నవతెలంగాణ-ఇల్లందు

పేదలు, మధ్య తరగతి కుటుంబాలకు ప్రకటించిన ఆరు గ్యారెంటీలు ప్రజా సంక్షేమం కాంగ్రెస్ కే సాధ్యమని మండల అధ్యక్షులు పులి సైదులు అన్నారు. రాజీవ్ నగర్ తండా, సిఎస్పి బస్తిలో శనివారం రోడ్డు షో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి సైదులు, తిలిక్ నగర్ ఎంపీటీసీ పాయం కృష్ణ ప్రసాద్, సీపీఐ, నాయకులు కుడితి శ్రీనివాస్, పినబోయిన వెంకన్న, బుచ్చిరెడ్డి, కొచ్చర్ల క్రాంతి కుమార్, ఎస్కే గని, నిర్మల మేరి, ఎల్లబాయ్, ఎస్కే పాష, అంజి, సాగర్ దసరాడం తదితరులు పాల్గొన్నారు.

కేటీపీఎస్ ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- ఈపీఎఫ్ నుండి జీపీఎఫ్ పై సమస్యలను పరిష్కరిస్తాం
- 800 మెగావాట్ల నూతన ప్లాంట్ నిర్మిస్తాం
- బీఆర్ఎస్ అభ్యర్థి వనమా హామీ
- కేటీపీఎస్ అంబేద్కర్ సెంటర్లో ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-పాల్వంచ



కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్‌లో ఉద్యోగ కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కొత్తగూడెం నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు హామీ ఇచ్చారు. శనివారం కేటీపీఎస్ అంబేద్కర్ సెంటర్లో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి కారు గుర్తుకు ఓటేసి నన్ను గెలిపించాలని ఉద్యోగ కార్మికులను ఆయన అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాతనే విద్యుత్ సంస్థలో ఉన్న అనేక సమస్యలు పరిష్కారం అయ్యాయని మళ్లీ కెసిఆర్ వస్తేనే మరిన్ని కొత్త ప్లాంట్ల నిర్మాణం కార్మిక సమస్యలకు పరిష్కారం అయ్యే అవకాశం ఉందని ఉద్యోగ కార్మికులందరూ మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే విధంగా ఓటు వేసి గెలిపించాలని కోరారు. నన్ను గెలిపిస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీలు ఇస్తూ పాల్వంచలో కేటీపీఎస్‌లో 800 మెగావాట్ల నూతన ప్లాంట్ నిర్మాణానికి విచ్చేస్తానని ఉద్యోగులకు మంచి వేతన సవరణ (పిఆర్సి) 7శాతం దీనివలన 3 వేల నుండి 7000 జీతాలు పెరుగుతాయి అన్నారు. కేటీపీఎస్ పాత ప్లాంట్ తీసివేయడం వలన 700 మంది ఉద్యోగులను వివిధ ప్రాంతాలకు తరలించారని, సీఎంతో మాట్లాడి మరల కేటీపీఎస్‌కు తీసుకొస్తాను హామీ ఇచ్చారు. రాష్ట్ర నాయకులు ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ నూతన రాష్ట్రానికి కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాతనే విద్యుత్ సంస్థల్లో 23 వేల మంది కార్మికులకు ఉద్యోగాలు కల్పించాలని అన్నారు. ఆంధ్ర ఉద్యోగులందరినీ పంపించి స్థానిక ఉద్యోగులకి అనేక ప్రమోషన్ల వచ్చే విధంగా చర్యలు తీసుకున్న ఘనత కేసిఆర్ కే దక్కిందన్నారు. రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తేనే విద్యుత్ సంస్థలకు మునుగడ ఉంటుందని అనేక మందికి విజయ అవకాశాలు వస్తాయని చెప్పారు. ఉద్యోగ కార్మికులు అందరూ కారు గుర్తుకు ఓటు వేసి వరమాను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ ఎన్నికల ప్రచారంలో జడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు రాజు గౌడ్, ఎస్‌విఆర్ కె.ఆచార్యులు, దాసరి నాగేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 409 OF 2021

M/s.Kapil Chits (Telangana) Private Limited, H.No. 4-1-14, 1st Floor, Main Road Yellandu, Town, Bhadradri Kothagudem District, Represented by its Branch Manager Cum Foreman,

.........DISPUTANT

VERSUS

Mrs. Chandavath Sridevi, & 4 Others

To

Opponent No.5. Surapaka Venkateswarlu S/o. Laxmaiah. Occ : Home Gaurd Yellundu, R/O H.No.12-100, Poosapalli, Rampaid, Yellandu, Bhadradri Kothagudem District.

......OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 1,41,191=00 against you and others and where as the above Arbitration/ Dispute is posted to 19.12.2023 for your appearance. Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/ Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 383 OF 2021

M/s.Kapil Chits (Telangana) Private Limited, H.No. 4-1-14, 1st Floor, Main Road Yellandu, Town, Bhadradri Kothagudem District, Represented by its Branch Manager Cum Foreman,

.........DISPUTANT

VERSUS

Mr. Kunja Ram Babu, & 2 Others

To

Opponent No.1. Kunja RamBabu, S/o. Mutyalu, Age : 34 Years, Occ : Abhi Digital, Studio, Gandugupally, R/o. H. No. 1-60, Gandugupally, Dammapeta, Bhadradri Kothagudem District, Pin Code : 507303.

......OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 91,935=00 against you and others and where as the above Arbitration/Dispute is posted to **19.12.2023** for your appearance. Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/ Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

పోరాడే గొంతులను అసెంబ్లీకి పంపించండి

- సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ఎస్‌సికెఎస్ (సీఐటీయూ) పిలుపు

నవతెలంగాణ-కొత్తగూడెం



30న తెలంగాణ అసెంబ్లీకి జరగనున్న ఎన్నికలలో సింగరేణి ప్రాంతంలో ఇల్లందు, సత్తుపల్లి, కొత్తగూడెం నియోజకవర్గాలలో పోటీచేస్తున్న సీపీఐ(ఎం), సీపీఐ అభ్యర్థులు దుగ్గి కృష్ణ, మాచర్ల భారతి, కూనంనేని సాంబశివరావులకు ఓట్లు వేసి గెలిపించాలని, పోరాడే గొంతులను అసెబ్లీకి పంపించాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం (ఎస్‌సికెఎస్) సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బి.మధులు పిలుపు నిచ్చారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని, పైగా సాక్షాత్తు ముఖ్యమంత్రి సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులే లేరని ప్రకటించి సింగరేణి కాంట్రక్ట్ కార్మికులను అవమానించాడని చెప్పారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల ఓట్లతో గెలిచిన కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు ఈ కాలంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల తరఫున మాట్లాడింది, పోరాడింది ఏమి లేదన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం సైతం తన పరిధిలో ఉన్న కోల్ ఇండియా వేతనాలను సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులకు అమలు చేయించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించందన్నారు. ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ అధికార బీఆర్ఎస్ పార్టీని విమర్శించడానికి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను వారి సమస్యలను ఉపయోగించుకున్నదే తప్ప తన మేనిఫెస్టోలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల గురించి కానీ, వారి సమస్యలగురించీ కానీ, ఒక్క ముక్క కూడా పెట్టలేదన్నారు. గతంలో తను అధికారంలో ఉన్న కాలంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికులకు చేసిందేమీ లేదు. గత కాంగ్రెస్ ప్రభుత్వ పదేళ్ల కాలంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించిన కనీస వేతనాల జి.ఒలను సవరించలేదని ఆరోపించారు. నేటి సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలకు బాధలకు బిఆర్ఎస్, బిజేపి, కాంగ్రేస్ పార్టీలే కారణంమన్నారు.

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు తమ సమస్యలపై పోరాడుతున్న సందర్భంలో సమ్మెలలో సిపిఐ, సిపిఎం పార్టీలు వారి నాయకులు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు అండగా నిలబడ్డారు. గతంలో సిపిఎం ఎమ్యేల్యేగా వున్న సున్నం రాజయ్య అసెంబ్లీలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై రాష్ట్ర ప్రభత్వాన్ని నిలదీశారని, కాంట్రాక్టు కార్మికుల గొంతును అసెంబ్లీలో వినిపించారనానరు. సిపిఎం, సిపిఐ పార్టీలు తమ మేనిఫెస్టోలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని, కోలిండియా వేతనాలను అమలు చేస్తామని, ఇతర సమస్యల పరిష్కరిస్తామని మేనిఫెస్టోలో చేర్చాయన్నారు. ఈ నేపథ్యంలో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే సిపిఎం, సిపిఐ అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా గెలవిల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందుకే పోరాడే గొంతుకు లైన సిపిఎం, సిపిఐ అభ్యర్థులకు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని, వారిని అసెంబ్లీకి పంపించాలని సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం (ఎస్‌సికెఎస్) సిఐటియు విజ్ఞప్తి చేస్తున్నట్లు సింరేణి కాంట్రాక్టు కార్మిలకు సంఘం (సిఐటియూ) రాష్ట్ర అద్యక్షులు దూలం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బి.మధులు తెలిపారు.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 355 OF 2021

M/s.Kapil Chits (Kosta) Private Limited, H.No. 2-1-101, 1st Floor, Masjid Center, Ashok Nagar, Main Road, Manuguru, Bhadradri Kothagudem District, Represented by its Branch Manager Cum Foreman,

.........DISPUTANT

VERSUS

Mr. Purushotham Madhu & 2 Others

To

Opponent No.1. Purushotham Madhu, S/o. Venkateswarlu, Age: 55 years, Occ: Driver, TSRTC Manuguru Depot, Emp Id: 827176, R/o. Q.No. MC-12, PV Colony, Manuguru Mandal, Bhadradri Kothagudem District.

Opponent No.3. Vudugu Bhaskar Rao, S/o. Veeraiah, Age: 52 years, Occ: Driver, TSRTC Manuguru Depot, Emp Id: 326717, R/o. H.No. 6-154/1, Near Nagarjuna Grameena Bank, Tekulaboru(V), Kunavaram Mandal, East Godavari District. Andhra Pradesh.

......OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 16,036=00 against you and others and where as the above Arbitration/Dispute is posted to **19.12.2023** for your appearance. Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/ Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 352 OF 2021

M/s.Kapil Chits (Kosta) Private Limited, H.No. 2-1-101, 1st Floor, Masjid Center, Ashok Nagar, Main Road, Manuguru, Bhadradri Kothagudem District, Represented by its Branch Manager Cum Foreman,

.........DISPUTANT

VERSUS

Mr. SK. Sarwar Pasha, & 6 Others.

To

Opponent No.2. Shaik Jhoni Pasha S/o. Latheff, Age: 34 years, Occ: Mechanical, S.C.R Mnuguru, R/o.H.No. 5-1-106/2, Muthyalamma Nagar, Manugur Town & Mandal, Bhadradri Kothagudem District.507117.

Opponent No.4. Kommu Prabhakar , S/o Poshaiah, Age: 33 years, Occ: Mechanical, S.C.R, Manguru, R/o.Q.No.22/1, Railway Colony, Nekkonda Town & Mandal, Warangal District.506122

Opponent No.5. Sunkari Rajendhar, S/o Sammaiah ,Age: 34 years, Occ: Operating S.C.R Manguru, R/o.Q.No.10-2, Railway Colony, Manuguru Town & Mandal, Bhadradri Kothagudem District.507117

Opponent No.6. Mohammad Khalil S/o Ismail, Age: 59 years, Occ: Operating & Maintaince ECHS Aerial Rope Way, Manguru, R/o.Q.No.10-2, Railway Colony, Manuguru Town & Mandal, Bhadradri Kothagudem District.507117

......OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 28,482=00 against you and others and where as the above Arbitration/Dispute is posted to **19.12.2023** for your appearance. Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/ Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 72 OF 2022

M/s.Kapil Chits (Kosta) Private Limited, H.No. 2-1-101, 1st Floor, Masjid Center, Ashok Nagar, Main Road, Manuguru, Bhadradri Kothagudem District, Represented by its Branch Manager Cum Foreman,

.........DISPUTANT

VERSUS

Mrs. Sode Thulasamma, & 6 Others

To

Opponent No.1. Sode Thulasamma, W/o. Raju Kumar, D/o Chinnaiah, Age: 47 years, Occ:ANM MPHA Manugur, Emp.Id:1612998, R/o.H.No:9-1-5B/A, Lenin Nagar, Manugur Mandal, Bhadradri Kothagudem District.

Opponent No.2. Arem Venkata Laxmi, W/o. Potaiah, Age: 48 years, Occ: ANM MPHA Manugur, Emp.Id:1619921, R/o.H.No.12-107, Sudimalla Post, Yellandu Mandal, Bhadradri Kothagudem Dist :507123.

Opponent No.3. Shyamala Venkata Ramanamma, D/o. Gangaiah, Age: 57 years, Occ: ANM MPHA Manugur, Emp.Id:1633164, R/o.Q.No.D-247, Bombay Colony, Manugur Mandal, Bhadradri Kothagudem District.

Opponent No.7. Paripelli Raju Kumar, S/o. Saylu, Age: 36 years, Occ: Private Contractor(Civil), R/o.H.No.9-1-5B/A, Lenin Nagar, Manugur Mandal, Bhadradri Kothagudem Dist:507117.

......OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 24,303=00 against you and others and where as the above Arbitration/Dispute is posted to **19.12.2023** for your appearance. Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/ Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

తనిఖీలలో 2కోట్ల 96లక్షల 60వేల నగదు సీజ్

- ఎన్నికల అధికారి, కలెక్టర్
- నియోజకవర్గాలకు ఈవీఎంలు



నవతెలంగాణ-పాల్వంచ

ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో భాగంగా తనిఖీలలో రూ.2 కోట్ల 96 లక్షల 60 వేల నగదు సీజ్ చేసినట్టు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక అలా తెలిపారు. శనివారం ఆమె మాట్లాడారు. పట్టుబడిన నగదుకు సంబంధించి తగిన ఆధారాలతో జిల్లా గ్రీవెన్స్ కమిటీ పరిశీలన తదుపరి 2 కోట్ల 58 లక్షల 93 వేలు విడుదల చేసినట్టు ఆమె చెప్పారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులకు ఎప్పటి కప్పుడు స్పందిస్తున్నామని చెప్పారు. ఇప్పటి వరకు సి-విజల్ యాప్ ద్వారా 222 ఫిర్యాదులు, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా 2750 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని పరిష్కరించామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికలలో ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నిష్పక్షపాతంగా ఓటు వినియోగించుకోవాలని చెప్పారు. ఎన్నికల అక్రమాలకు సంబంధించిన ఫిర్యాదులు సి విజిల్ యాప్‌కు కానీ, 1950 24 గంటలు పని చేయు కంట్రోల్ రూముకు కానీ తెలియచేయాలని, ఫిర్యాదు చేసిన వ్యక్తుల సమాచారం గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఆమె తెలిపారు.

నియోజకవర్గాలకు ఈవీఎంలు

పినపాకకు 68, ఇల్లందు 75, కొత్తగూడెం 113, అశ్వారావుపేట 30, భద్రాచలం 26 మొత్తం 312 ఈవిఎంలు ఇస్తున్నామని ఎన్నికల అధికారి ప్రియాంక అలా తెలిపారు. శుక్రవారం రాత్రి ఈవిఎం గోదాంను పరిశీలించారు. శుక్రవారం నిర్వహించిన ఈవిఎం కమిషనింగ్‌లో సమస్యలు రావడం పట్ల అదనంగా అన్ని నియోజకవర్గాలకు ఈవిఎంలు ఇస్తున్నట్లు ఆమె తెలిపారు. 30 శాతం రిజర్వ్‌లో ఉండాలని చెప్పారు. అనంతరం ఈవిఎంలు ర్యాండమైజేషన్ నిర్వహించారు. శనివారం ఆయా నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు, ఈవిఎంలు కమిషనింగ్ నిర్వహించాలని ఆమె పేర్కొన్నారు.

పొదెం గెలుపు కోసం తెలుగుతమ్ముళ్ల విస్తృత ప్రచారం

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

భద్రాచలం కాంగ్రెస్, తెలుగుదేశం, సిపిఐ మిత్రపక్షాల కూటమి అభ్యర్థి పొదెం వీరయ్య గెలుపు కోసం భద్రాచలం పట్టణంలో తెలుగుదేశం కార్యకర్తలు విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు. పట్టణంలోని 20 వార్డుల పరిధిలో ఆ పార్టీ కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మ్యానిఫెస్టోని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. ప్రచార కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎస్.కె అజీమ్ మాట్లాడుతూ ఎంతోమంది ప్రాణాలు తెగించి సాధించుకున్న తెలంగాణ దొరల పాలన చేతులకు వెళ్లిందని విమర్శించారు. ఈ ఎన్నికల్లో పొదెం వీరయ్యను గెలిపించే బాధ్యత తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు భుజం పై వేసుకుంటున్నారని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో నాయకులు కోడాల శ్రీనివాస్, అభినేని శ్రీనివాస్, ఖమ్మం పాటి సురేష్ కుమార్, చిట్టిబాబు, కుంచాల రాజారావు, అనసూయ, భవాని, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలలో నవభారత్ పబ్లిక్ స్కూల్ విద్యార్థి ప్రతిభ

నవతెలంగాణ-కొత్తగూడెం



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదు బాచుపల్లిలో శుక్ర, శనివారాల్లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలలో నవభారత్ పబ్లిక్ స్కూల్‌కి చెందిన విద్యార్థి కొట్టె సాయి శ్రీ వాత్సవ్ ప్రతిభ చాటాడు. బ్రెస్ట్ స్ట్రోక్ 200, 50 మీటర్ల విభాగంలో రాణించి రెండు కాంస్య పతకాలు సాధించాడు. సాయి శ్రీ వాత్సవ్ మాట్లాడుతూ.. రాష్ట్ర స్థాయి పోటీల్లో రెండు కాంస్య పతకాలు సాధించడం చాలా సంతోషంగా ఉందని, స్విమ్మింగ్ కోచ్‌లు, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో రెండు కాంస్య పతకాలు సాధించగలిగానని ఇదే స్ఫూర్తితో మరిన్ని పతకాలు సాధించి కొత్తగూడెం పట్టణానికి మంచి పేరు తీసుకొస్తానన్నారు. నవభారత్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ ఎంవి. శ్రీనివాస్ రెడ్డి, సాయి శ్రీవాత్సవ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. కోచులు శామ్యూల్, రాంబాబు, సంధ్య, హనుమంత రాజు, సామ్యూల్ అభినందించారు.



ఆత్మస్థైర్యం పెంచేలా ఉద్యమాలు

నవతెలంగాణ-చంద్రుగొండ

కార్మికుల వేతనాల పెంపు కోసం ఆత్మస్థైర్యం పెంచేలా ఉద్యమాలు నిర్వహించిన వ్యక్తి పిట్టల అర్జున్ అని సిఐటియూ జిల్లా కార్యదర్శి డి.వీరన్న అన్నారు. సిఐటియూ జిల్లా నాయకుడు, సీపీఐ(ఎం) అశ్వారావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి పిట్టల అర్జున్ విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని అన్ని రంగాల కార్మిక ఉద్యోగుల్లో విస్తృత ప్రచారం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్నం భోజన వేతనాలు సాగిన సమరశీల పోరాటాలకు ఆయన నాయకత్వం వహించారు అన్నారు. కార్మికుల హక్కుల సాధన కోసం అండగా నిలబడ్డారన్నారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ కార్యదర్శి వెంకటాచారి, అధ్యక్షులు వెంకటేశ్వర్లు కార్మికులు పాల్గొన్నారు.

ప్రజల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలన్నదే నా లక్ష్యం

- మాజీ ఎమ్మెల్యే జలగం

నవతెలంగాణ-కొత్తగూడెం



అన్ని వర్గాల ప్రజల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలన్నదే నా లక్ష్యమని కొత్తగూడెం నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు అన్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన కొత్తగూడెం సింగరేణి ప్రాంతాలు, కొత్తగూడెం మున్సిపల్ వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జలగం వెంకట రావు మాటాడారు. కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికలలో సింహం గుర్తుపై పోటీ చేస్తున్నానని చెప్పారు. కొత్తగూడెం నియోజకవర్గ సమగ్రాభి వృద్ధి, కొత్తగూడెం నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలన్నదే తన లక్ష్యమని చెప్పారు. తన సింహం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో భాగంగా కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలంలోని సింగరేణి ప్రాంతం, గౌతంపూర్ ఏరియా, రుద్రంపూర్ ఏరియా, దన్ బాద్ తండా, దన్‌బాద్, 4-ఇంక్లైన్, 3- ఇంక్లైన్ ఏరియా, కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని వార్డు 6, 7, 8, 9, 10, 11, 12, 31లలో, లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీనగర్, ప్రశాంతి నగర్ పంచాయతీ, లోతువాగు పంచాయతీల ప్రాంతాల్లో పర్యటించి ఓటర్లను కలుసుకున్నారు.

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ముందస్తు రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-భద్రాచలం రూరల్



భద్రాచలం విశ్రాంత ఉద్యోగుల భవనంలో రాజ్యాంగ సృష్టి కర్త బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను శనివారం నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేశారు. అంబేద్కర్ రాజ్యాంగ రచనా కాలంలో ఎన్నో ఒడుదుడుకులు ఎదుర్కొని అత్యంత విలువైన రాజ్యాంగాన్ని మనకు అందించారని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమానికి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు భూషన్ రావు అధ్యక్షత వహించారు. తదుపరి రాజ్యాంగ పీఠికలోని అంశాలను వెంకటేశ్వర రావు సభ్యుల చేత ప్రమాణం చేయించారు. ముఖ్య అతిథులుగా జానవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ఎంటి వి.కస్తూరి, రాష్ట్ర సభ్యులు వెంకటేశ్వర్ రావు, డిగ్రీ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ భద్రయ్య, పర్యావరణ ప్రేమికులు లయన్ డా.గోళ్ళ భూపతి రావు, జిల్లా కార్యదర్శి తిరుపతి రావు, ఉపాధ్యక్షులు వీరభద్రం, విశ్రాంత సంఘ సభ్యులు తులసీదాస్ హనుమంత రావు, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు. జానవిజ్ఞాన వేదిక నిర్వహించే మూఢనమ్మకాలు వ్యతిరేక కార్యక్రమాలు చెకుముకి సైన్స్ సంబరాలు గురుంచి జానవిజ్ఞాన వేదిక సెక్రటరీ తిరుపతి రావు వివరించారు. మొదటి మహిళా సుప్రీం కోర్ట్ జడ్జి ఎస్ఎంటి పాతిమా బేగంకు నివాళులు అర్పించారు. ట్రెసరర్ హనుమంత రావు వందన సమర్పణ చేశారు.

కూనంనేని వెంటే కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు

కొత్తగూడెం : ప్రజల మధ్య వుంటూ ప్రజా సేవకుడిగా అనునిత్యం అందుబాటులో ఉంటున్న కూనంనేని సాంబశివరావు వెంటే కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు నడిచేందుకు సిద్ధమవుతున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా అన్నారు. కాంగ్రెస్, సీపీఐ(ఎం), టీడీపీ, టీజేఎస్, ప్రజాపంథా పార్టీలు బలపరుస్తున్న సీపీఐ నియోజకవర్గ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు విజయాన్ని కాంక్షిస్తూ శనివారం కొత్తగూడెం పట్టణంలోని 28, 29, 30 వార్డుల పరిధిలోని దుర్గప్ బస్తీ, నెహ్రూబస్తిలలో స్ట్రీట్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శేషగిరిభవన్ ఆవరణలో జరిగిన సమావేశంలో సాబీర్ పాషా మాట్లాడారు. దుంపల రాజేష్, మాజీ కౌన్సిలర్ దుంపల అనురాధ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమన్, సరోజన, శ్రీనివాస్, రాబర్ట్, రాము, రూప, కళ్యాణి, మహారాణి, సరోజ, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

కూనంనేని జోరుగా ప్రచారం : లక్ష్మీ దేవిపల్లి మండలంలో అభ్యర్థి కూనంనేని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని సీతా రాంపురం, కారుకొండ, గడ్డిగుట్ట గొండ్ల రామ వరం,హెూలీ తండా పలు గ్రామ పంచాయతీలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలతో మమేకమై వారి కుటుంబ బాగోగులు తెలుసుకుంటూ ప్రచార పర్వాన్ని ముందుకు సాగించారు. కాంగ్రెస్ నాయకులు ఏనుగుల అర్జున్ రావు, సిపిఐ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న 40కుటుంబాలు

- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మెచ్చా

నవతెలంగాణ-దమ్మపేట



మండల కేంద్రంలోని దారా యుగంధర్ నివాసం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 40 కుటుంబాలు పార్టీలో చేరారు. వారందరికీ కండువాలు కప్పి మెచ్చా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు దొడ్డాకుల రాజేశ్వరరావు, వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున్ రావు, సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ దారా యుగంధర్, టౌన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యార్లగడ్డ బాబు, రావుల శ్రీను, రాంబాబు, వీరబాబు, చిట్టి బాబు, యేసు, అబ్దుల్ జిన్నా, కాసిన శ్రీను, రాంబాబు, బెక్కమ్ వెంకటేశ్వరరావు, దారా రాము, పాపారావు, వెంకటేశ్వరరావు, విరేశ్వతరావు, సతీష్, శ్రీరాములు సత్యనారాయణ తదితరులు ఉన్నారు.



పొదెం వీరయ్య గెలుపే లక్ష్యం : సర్పంచ్‌లు

నవతెలంగాణ-దుమ్ముగూడెం

30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం అసెంబ్లీ స్థానం నుండి పోటీ చేస్తున్న ఎమ్మెల్యే పొదెం వీరయ్య గెలుపే లక్ష్యంగా తాము శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీకి చెందిన గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు అన్నారు. శనివారం మండలంలోని లక్ష్మీనగరంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఆ పార్టీ మండల అధ్యక్షులు లంకా అబ్బులు అధ్యక్షతన పార్టీకి చెందిన సర్పంచ్‌ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ భద్రాచలం అసెంబ్లీ అభ్యర్థి పొదెం వీరయ్యను గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. 2018 కంటే అత్యధిక మెజారిటీతో పొదెం వీరయ్య గెలిచేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పర్సా శివరామకృష్ణ, తెల్లం వరలక్ష్మీ, కోర్సా అశ్విని, కట్టం కృష్ణ, కొమరం బాలకృష్ణ, పర్సా చిన్నారావు, మడకం నాగేంద్రబాబు, కోర్సా సునీత, మడకం చందు, పూజారి మోహన్ రావు, పాయం తులసి తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న సర్పంచ్ రమేష్

నవతెలంగాణ-పాల్వంచ



పాల్వంచ మండలం దంతేలబోరా ఎస్సీ కాలనీ గ్రామానికి చెందిన వేల్పుల సమ్మక్క అనారోగ్యం బాగా లేక భద్రాచలం గవర్నమెంట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని సర్పంచ్ గద్దల రమేష్ వెళ్లి పరామర్శించి, మందులు నిమిత్తం రూ.4వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధైర్య పడొద్దు అండగా నేను వుంటానని వారి కుటుంబానికి భరోసానిచ్చి ధైర్యం చెప్పినారు.

కాంగ్రెస్ జెండా నే పేదలకు అండా దండ : శ్రీవాణి

నవతెలంగాణ-పినపాక

పినపాక కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు విజయాన్ని కాంక్షిస్తూ శనివారం మండలంలోని పలు గ్రామాల్లో ఆ పార్టీ శ్రేణులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టోను, ఆరు గ్యారెంటీల పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం సాగించారు. ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ నుంచి ప్రారంభించి భూపాలపట్నం, సీతంపేట, నారాయణపురం, బందగిరినగరం, రావిశెట్టి గూడెం, పినపాక, తోగ్గూడెం, గోపాలరావు పేట, గోవిందాపురం వరకు గ్రామాల్లో రోడ్ షో నిర్వహిస్తూ, ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మహిళా నాయకురాలు పోలెబోయిన శ్రీవాణి మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు గొడిశాల రామనాథం, టీడీపీ మండల అధ్యక్షుడు తోట వెంకటేశ్వర్లు, సీపీఐ నాయకులు గద్దం మనోహర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగిరెడ్డి వెంకట రెడ్డి, మాజీ ఎంపీపీ పడిగ నాగయ్య, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ విధానాలు దేశ ప్రజలకు ప్రమాదకరం

- సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందాకరత్

నవతెలంగాణ-బోనకల్



కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, కాంగ్రెస్ అనుసరిస్తున్న విధానాలు దేశ ప్రజలకు ప్రమాదకరమని, ఆ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలంటే శాసనసభలో సీపీఐ(ఎం) ప్రజాప్రతినిధులు ఎన్నిక కావాలని అప్పుడే ప్రజా సమస్యల పరిష్కారం అవుతాయని సీపీఐ(ఎం) పోలిట్ బ్యూరో సభ్యురాలు బృందాకరత్ అన్నారు. మండల పరిధిలోని రావినూతల గ్రామంలో సీపీఐ(ఎం) మధిర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పాలడుగు భాస్కర్ విజయాన్ని కాంక్షిస్తూ శనివారం రాత్రి బహిరంగ సభ దొండపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. బిజెపి, కాంగ్రెస్, బీఆర్ఎస్ ఊసరవెల్లి పార్టీలని ఎద్దేవా



చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మూడు వ్యవసాయ నల్ల చట్టాలను తీసుకువస్తే ఢిల్లీని రైతులు దిగ్బంధనం చేసి విజయం సాధించారన్నారు. ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని విమర్శించారు. ఉపాధి హామీ పథకాలలో కేంద్ర ప్రభుత్వం 33 వేల కోట్లు కోత విధించింది అన్నారు. ఉపాధి హామీ పథకంలో కూలీలకు కనీసం 150 కూడా రావటం లేదన్నారు. ఉపాధి హామీ కూలీలకు నిర్దిష్టంగా వేతనాలు చెల్లించడం లేదన్నారు. బిజెపి బీఆర్ఎస్ పెట్టుబడిదారుల, కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తున్నాయని విమర్శించారు. శాసనసభలలో సిపిఎం ఎమ్మెల్యేలు ఉంటే కార్మికుల కోసం, ప్రజల కోసం పోరాటాలు చేస్తారన్నారు. బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్చి, మనువాదాన్ని అమలు చేయటానికి ప్రయత్నాలు చేస్తుందని విమర్శించారు. భారత రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని బిజెపి మారుస్తుందన్నారు. పెట్టుబడిదారులకు, కార్పొరేట్ సంస్థలకు, మతోన్మాదులకు వ్యతిరేకంగా సీపీఐ(ఎం), సిఐటియు మాత్రమే పోరాటం చేస్తుందన్నారు. మధిర నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన మల్లు భట్టి విక్రమార్క ఏనాడైనా ప్రజల సమస్యల గురించి పట్టించుకున్నారా అని ఆమె ప్రజలను అడిగారు. ఉపాధి కూలీల పనుల వద్దకు ఏనాడైనా వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారా, అటువంటి ఎమ్మెల్యే మధిరకు అవసరమా అని ఆమె ప్రశ్నించారు. అదే సిపిఎం ఎమ్మెల్యే ఉంటే ఉపాధి హామీ కూలీల వద్దకు స్వయంగా వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకుంటారని వారి సమస్యల పరిష్కారం కోసం శాసనసభలో పోరాటాలు చేస్తారన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ బిజెపి విధానాలను అమలు చేస్తున్నాడని విమర్శించారు. బిజెపి బీఆర్ఎస్ ఒకటే నన్నారు. ప్రస్తుతం మనం రాజకీయ సవాలు ఎదుర్కొంటున్నామని, ఈ రాజకీయ సవాలను సిపిఎం ధైర్యంగా ఎదుర్కొంటుందన్నారు. మధిర నియోజకవర్గ నుంచి పోటీ చేస్తున్న సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి పాలడుగు భాస్కర్ పోరాట నాయకుడని, కార్మిక సంఘం నాయకుడని ఆయనను గెలిపించడం ద్వారా ప్రజా, కార్మిక సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు.కార్మిక శ్రామిక పేద ప్రజల సమస్యల పరిష్కారం కావాలంటే ప్రత్యామ్నాయ విధానాలను అవలంబిస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించడం ద్వారానే మధిర నియోజకవర్గం అభివృద్ధి చెందుతుంది అన్నారు. ఈ ఎన్నికలలో సీపీఐ(ఎం) అభ్యర్థి పాలడుగు భాస్కర్‌ను గెలిపించి మధిర నియోజకవర్గ ప్రజల సత్తా చాటాలని కోరారు. బృందాకరత్ ఇంగ్లీషులో మాట్లాడగ తెలుగులో సిఐటియు జాతీయ కోశాధికారి మండలపు సాయిబాబు అనువదించారు. బహిరంగ సభలో రాష్ట్ర కార్యదర్శులకు సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, సీపీఐ(ఎం) మధిర నియోజకవర్గ అభ్యర్థి పాలడుగు భాస్కర్, ఐలు రాష్ట్ర నాయకులు పార్థసారథి, ఏడు నూతల శ్రీనివాసరావు, సిఐటియు రాష్ట్ర నాయకులు రాజారావు, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు, సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు.

చట్టసభలో కమ్యూనిస్టు ఎమ్మెల్యేలు ఉంటేనే ప్రజలకు ప్రయోజనం

నవతెలంగాణ-గార్ల



ప్రజా పోరాటాలు నిర్వహించే కమ్యూనిస్టులు చట్టసభలలో ఉంటేనే పేదలు, మధ్యతరగతి ప్రజలు, కార్మికులు, రైతులు, కర్షకులకు న్యాయం జరుగుతుందని సీపీఐ(ఎం) మండల నాయకులు కందునూరి శ్రీనివాస్ అన్నారు. ఇల్లెందు నియోజకవర్గం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దుగ్గి కృష్ణ గెలుపును కోరుతూ మండలంలోని బుద్ధారం, వెంకటాపురం, కంసలి తండ, పినిరెడ్డిగూడెం తదితర గ్రామాలలో శనివారం కరపత్రాలతో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బూర్జువా పార్టీల తరపున గెలిచిన ఎమ్మెల్యేలు చట్టసభలలో ప్రజల కోసం ఏం మాట్లాడలేరని వారి స్వ ప్రయోజనాల కోసమే మాట్లాడుతూ సమయాన్ని వృధా చేసుకుంటున్నారని గెలవకముందు ఒక పార్టీలో ఉంటూ గెలిచాక మరో పార్టీలోకి వెళుతూ నియోజకవర్గ ప్రజలు ఆత్మా అభిమానాన్ని తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రజల కోసం పని చేస్తున్న సీపీఐ(ఎం) ను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ ప్రచారంలో మండల నాయకులు వి.వెంకటేశ్వర్లు, మల్లెల నాగమణి, అలవాల సత్యవతి, కె.ఈశ్వర్ లింగం, గుగులోత్ వశ్యా, ఎ.రామకృష్ణ, జి.వీరభద్రం, బాల, సీతారం, నంద్యా, సుజాత, అయా శాఖల సభ్యులు, ఉప సర్పంచ్ భాగం లోకేశ్వరావు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

శ్రీరాగా ప్లే స్కూల్‌లో "మేము-మనఊరు-పరిశుభ్రత"

నవతెలంగాణ-కొత్తగూడెం



కొత్తగూడెం, మేదరబస్తిలోని శ్రీరాగా ప్లే స్కూల్‌లో "మేము-మన ఊరు-పరిశుభ్రత" అనే వినూత్న కార్యక్రమాన్ని శనివారం ప్లే స్కూల్ చిన్నారులు నిర్వహించారు. ముందుగా పాఠశాల కరస్పాండెంట్ మల్లారపు వర ప్రసాద్ మాట్లాడుతూ ప్లే స్కూల్ చిన్నారులకు, టీచర్స్‌కు స్కూల్ ఆవరణను, చుట్టు ప్రక్కల పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరూ వారి వారి ఇండ్లలో తడి చెత్తను పొడి చెత్తను వేరువేరుగా చెత్త కుండీల్లో వేయాలని అలాగే చుట్టూ వున్న పరిసరాలను కూడా పరిశుభ్రంగా కాపాడుకోవాలని అన్నారు. ప్లే స్కూల్ లోని పిల్లల తరగతి గదులను స్వచ్ఛందంగా శుభ్రం చేసి, చెత్త ఏరివేసి చెత్తబుట్టల్లో పడేసి ఆ చెత్తను మునిసిపాలిటీ వారు ఏర్పాటు చేసిన చెత్త కుండీల్లో వేశారు. స్కూల్ ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మల్లారపు కవిత, ఉపాధ్యాయులు రాంబాబు, సంధ్య, పూజిత, నాగమణి, పాల్గొన్నారు.

మహిళా ఔన్నత్యాన్ని చాటి చెప్పిన గురుకుల డిగ్రీ విద్యార్థులు

నవతెలంగాణ-మణుగూరు : మహిళా ఔన్నత్యాన్ని మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు చాటి చెప్పారని ప్రిన్సిపల్ ఈ.పుష్ప కుమారి అన్నారు. శనివారం మిట్ట గూడెంలో గల తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మహిళ హింస నిర్మూలన దినోత్సవం నిర్వహించారు. కళాశాల నుండి మిట్టగూడెం కళ్యాణపురం వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సమాజంలో స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి విద్యార్థులకు తెలియజేశారు.

ధనస్వామ్యాన్ని బద్దలు కొట్టండి...ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టండి

- ఓటు అమ్ముకుంటే బతికున్న శవంతో సమానం, సిగ్గులేదా..! పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఇల్లందు

అసెంబ్లీ ఎన్నికల్లో కొన్ని రాజకీయ పార్టీలు డబ్బులు పంచుతూ ఓట్లు కొనుగోలు చేస్తాయని, వీటిని పెద్ద మనసుతో సున్నితంగా తిరస్కరించాలని జైభారత్ జస్ట్ ఓట్ తెలంగాణ క్యాంపెయిన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి ఖదిజ్ఞాసి వీరయ్య ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ఏరియా కమిటీ జైభారత్ యస్‌సి పోరాట వేదిక అధ్యక్షురాలు, జైభారత్ సామాజిక విప్లవ రణభేరి హైదరాబాద్ ఏరియా కమిటీ కార్యదర్శి ఖదిజ్ఞాసి, విజయలక్ష్మి అడ్వకేట్ ఆధ్వర్యంలో శనివారం ధనస్వామ్యాన్ని బద్దలు కొట్టండి ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టండి ఓటు అమ్ముకుంటే బ్రతికున్నా శవంతో సమానం, సిగ్గులేదా..! అనే పోస్టర్ ఆవిష్కరణ ఆవిష్కరించారు. నాయకులు ఐలయ్య యాదవ్, జైభారత్ సామాజిక విప్లవ రణభేరి జిల్లా కార్యదర్శి, అహ్మద్, రెహ్మాన్ బాషా గౌష్ తదితరులు మాట్లాడారు. ఖదిజ్ఞాసి విజయలక్ష్మి, హైదరాబాద్ ఏరియా కమిటీ జైభారత్ యస్‌సి పోరాట వేదిక అధ్యక్షురాలు, జైభారత్ సామాజిక విప్లవ రణభేరి హైదరాబాద్ ఏరియా కమిటీ కార్యదర్శి ఖదిజ్ఞాసి త్రిమూర్తులు, ఖదిజ్ఞాసి రమణ, పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో పలు కుటుంబాలు చేరిక

నవతెలంగాణ-వేంసూరు

మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ సమక్షంలో శనివారం వేంసూర్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కిన్నెర లాజర్ ఆధ్వర్యంలో పలు కుటుంబాలు కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లో చేరాయి. ఈ సందర్భంగా సంభాని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో విలువలు లేకపోవడంతోనే బీఆర్ఎస్‌లో చేరారని, సండ్ర వెంకట వీరయ్య గెలుపుని ఎవరు ఆపలేరని, త్వరలో మంత్రిగా మీ ముందుకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండూరి సుధాకర్, ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాల వెంకటరెడ్డి, జాబిశెట్టి కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

కారేపల్లిలో దండకారణ్య పార్టీ ప్రచారం

నవతెలంగాణ-కారేపల్లి

గోండ్వానా దండకారణ్య పార్టీ వైరా అభ్యర్థి దనసరి వెంకటేశ్వర్లు శనివారం కారేపల్లి మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఆదివాసి సంఘాలు ఆధ్వర్యంలో అప్పాయిగూడం, గుట్టకిందిగుంపు, రేగులగూడెం, అనంతారం, వెంకటసాయినగర్‌లలో ప్రచారం చేశారు. ఈ సంధర్భంగా దనసరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాజకీయ పార్టీలు ఆదివాసీలను విస్మరించాయన్నారు. ఆదివాసీల బలంను తెలియచెప్పటం, ఆదివాసీ హక్కులను కాపాడుకోవటం కోసం ఎన్నికలలో నిలబడినట్లు తెలిపారు. తూరఊదుతున్న మనిషి గుర్తుకు ఓటు వేసి ఆదివాసిలకు మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదివాసీ సంఘాల నాయకులు వట్టం నాగేశ్వరావు, ఈసాల రాంబాబు, ఎదలపల్లి శ్రీనివాస్, వాసం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ దొరల పాలైంది

ఖమ్మంలో మాఫీయా ముఠాలు దోచుకుంటున్నాయి

ఖమ్మం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు

నవతెలంగాణ-ఖమ్మం

తెలంగాణ దొరల పాలైందని, ఖమ్మంలో మాఫీయా ముఠాలు దోచుకుంటున్నాయని మాజీ మంత్రి, కాంగ్రెస్ ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. శనివారం ఖమ్మం 15వ డివిజన్ అల్లిపురం గ్రామంలో స్థానిక కార్పొరేటర్ రావూరి కరుణ సైదు బాబు, కాంగ్రెస్, టిడిపి ,సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీ కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. మహిళల జీవితాల్లో వెలుగులు నింపాలని కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలతో తెలంగాణ ప్రజల జీవితాల్లో మార్పు వస్తోందన్నారు. అభివృద్ధి ఖమ్మం కోసం ప్రగతిశీల ఖమ్మం కోసం కాంగ్రెస్ పార్టీనే గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, మానుకొండ రాధా కిషోర్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సీపీఐకి టీడీపీ మద్దతు

నవతెలంగాణ-కొత్తగూడెం

కొత్తగూడెం అసెంబ్లీ నియోజక వర్గం నుండి పోటీ చేస్తున్న సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావుకు టీడీపీ పూర్తిస్థాయి మద్దతు ప్రకటిస్తుందని రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షులు కాపా కృష్ణమోహన్ తెలిపారు. శనివారం చుంచుపల్లి మండలంలోని టీడీపీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణమోహన్ మాట్లాడారు. ఏకగ్రీవంగా సిపిఐకి మద్దతు ప్రకటిస్తు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సాంబశివరావు విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు బివి. రమణారావు, ఎం.కోటయ్య, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలి

నవతెలంగాణ-ఆళ్ళపల్లి

ఈ నెల 30వ తారీఖున జరిగే తెలంగాణ రాష్ట్రం అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అమూల్యమైన ఓటును వేసి ప్రజలు గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పర్వీన్, సునీత అన్నారు. ఈ మేరకు శనివారం ఆళ్ళపల్లి మండల పరిధిలోని మర్కోడు గ్రామంలో పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు గెలుపు కోసం ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం విస్తృతంగా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత కాంగ్రెస్ పరిపాలన కాలంలో అన్ని వర్గాల నిరుపేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మ్యానిఫెస్టోలోని ఆరు గ్యారంటీలు ప్రజలకు భరోసా కల్పిస్తున్నాయన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో తాళ్లపల్లి వెంకన్న, కొమరం ప్రభాకర్, సుతారి కాంతారావు, కొమరం వెంకటనారాయణ, వగలబోయిన సతీష్, రణం శేఖర్, తాళ్లపల్లి చిరంజీవి, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

కేరళ రాష్ట్రంలో లాగా ఉపాధి హామీ కూలీలకు వేతనాల చెల్లింపుకు కృషి

సీపీఐ(ఎం) మధిర నియోజకవర్గ అభ్యర్థి పాలడుగు భాస్కర్

నవతెలంగాణ - బోనకల్

కేరళ రాష్ట్రంలో ఉపాధి హామీ కూలీలకు వేతనాలు చెల్లించిన విధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా చెల్లించాలని అందుకు తాను శాసనసభలో పోరాటం చేస్తానని సిపిఎం మధిర నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి పాలడుగు భాస్కర్ అన్నారు. రావినూతల లో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ కాంగ్రెస్ అభ్యర్థులు రోజుకు డబ్బులు ఇచ్చి ప్రచారానికి సభలకు తీసుకెళ్తున్నారని కానీ తన సభలకు మాత్రం ప్రజల స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యల హాజరవుతున్నారన్నారు. ఇదే తన విజయానికి నాంది అన్నారు. మధిర నియోజకవర్గం ఆ పోరాటాల పురిటిగడ్డ అని ఆ పోరాటాల పురిటిగడ్డపై పోరాట యోధుడిగా ఉన్న తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మధిర నియోజకవర్గాన్ని బోడిపుడి వెంకటేశ్వరరావు, కట్టా వెంకట నరసయ్య ఏ విధంగా అభివృద్ధి చేశారు.. వారి స్ఫూర్తితో మధిర నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. మధిర నియోజకవర్గంలో సిపిఎం సిఐటీయులకు ప్రజాబలం ఉందని ఆ బలంతోనే తాను విజయం సాధిస్తానన్నారు. ప్రజలు డబ్బు సంచులతో వచ్చే వారిని గమనించి వారిని ఎన్నికలలో ఓడించాలని పిలిపించారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన మల్లు భట్టి విక్రమార్క ఐదు సంవత్సరాల నుంచి జిల్లా పరిషత్ చైర్మన్ గా ఉన్న లింగాల కమల్ రాజు వారి పరిపాలన కాలంలో మధిర నియోజకవర్గాన్ని ఎందుకు అభివృద్ధి చేయలేదని ఆయన ప్రశ్నించారు.



ప్రభుత్వంతో పోరాడే పోరాట యోధుడు భాస్కర్ ను శాసనసభకు పంపించాలి

పజా సమస్యల కోసం కార్మిక హక్కుల కోసం రాష్ట్ర ప్రభుత్వంతో నేరుగా పోరాడుతున్న పోరాటయోధులు కార్మిక సంఘం నాయకుడు పాలడుగు భాస్కర్ ను శాసనసభకు పంపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ఓటర్లను కోరారు. రావినూతల సభలో మాట్లాడుతూ.. భూమికోసం భుక్తి కోసం సాగినటువంటి వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల స్ఫూర్తితో పాలడుగు భాస్కర్ పోరాటం చేస్తారన్నారు. నేడు రాజకీయాల చుట్టూ డబ్బు తిరుగుతున్నాయి అన్నారు. ఆ డబ్బు ప్రభావంతో రాజకీయ పార్టీ నాయకులు చేస్తున్న మోసాలకు ప్రజల బలవుతున్నారన్నారు. మూడుసార్లు మధిర నియోజకవర్గ ప్రజలు మల్లు భట్టి విక్రమార్కను గెలిపించారని కానీ ఏనాడు మధిర నియోజకవర్గం అభివృద్ధి చేయకుండా నాలుగో సార్ తనను గెలిపిస్తే తనకు పెద్ద పదవి వస్తుందని మధిర స్వరూపాన్ని మారుస్తానని ప్రజలకు భ్రమలు కల్పిస్తున్నాడని, ఐదేళ్లుగా జిల్లా పరిషత్ చైర్మన్ గా ఉన్న లింగాల కమల్ రాజు తనకు ఒక అవకాశం ఇవ్వాలని ప్రజలను అడుగుతున్నారని, వీరు పదవిలో ఉన్న కాలంలో మధిర నియోజకవర్గానికి ఏమీ చేశారో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. మల్లు భట్టి విక్రమార్క, లింగాల కామరాజు చేసిన అభివృద్ధి ఒక్కసారి బోనకల్ మండల ప్రజలు పరిశీలించాలని కోరారు. వీరి అభివృద్ధి రావినూతల నుంచి బోనకల్లు వరకు, బోనకల్లు నుంచి ఖమ్మం వరకు, ముదిగొండ నుంచి చిరుమర్రి వరకు చూస్తే అర్థమవుతుందన్నారు. సిపిఎం రాష్ట్ర వ్యాప్తంగా 19 స్థానాల్లో పోటీ చేస్తుందని 20వ స్థానంగా కొత్తగూడెం నుంచి పోటీ చేస్తున్న కూనంనేని సాంబశివరావు పోటీ చేస్తున్న స్థానం కూడా సిపిఎం అభ్యర్థి పోటీ చేస్తున్నట్లుగానే తాము భావిస్తున్నామని తెలిపారు మధిర నియోజకవర్గంలో సిపిఐ నాయకత్వం ఆలోచించి సిపిఎం అభ్యర్థికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

అమ్ముడుపోని నాయకులను ఎన్నుకోవాలి



(మొదటిపేజీ తరువాయి)

మణిపూర్ లో నెలల కొద్దీ హింస చోటు చేసుకున్నా ఏనాడూ ఆ రాష్ట్రానికి వెళ్లని మోడీ.. వరల్డ్ కప్ క్రికెట్ మాత్రం చూసేందుకు సమయం దొరికిందన్నారు. ప్రజా హక్కుల మీద దాడులు జరుగుతున్నాయన్నారు. మోడీ అనే మేనేజర్ ను మార్చి దేశ సంపత్తిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈడీ, సిబిఐ లను మోడీ దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో ఏ పార్టీ గెలిచినా బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేస్తామనడం వెనుక గెలిచిన వారిని కొనుగోలు చేసే దురాలోచన దాగుందన్నారు. ఎవరైతే అమ్ముడుపోరో అటువంటి నాయకులను ఎన్నుకోవాలని కోరారు.

కమ్యూనిస్టులు చట్టసభల్లో ఉంటేనే ప్రజలకు మేలు : తమ్మినేని

కమ్యూనిస్టులు అసెంబ్లీలో ప్రవేశిస్తేనే ప్రజల మేలు కోరే పనులు చేస్తారని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి, పాలేరు నియోజకవర్గ అభ్యర్థి తమ్మినేని వీరభద్రం అన్నారు. ఉపాధిహామీ వంటి చట్టాలు చట్ట సభల్లో కమ్యూనిస్టులు ఒత్తిడి చేయడం వల్ల వచ్చాయన్నారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా అటవీహక్కుల చట్టం వచ్చిందన్నారు. తెలంగాణ వచ్చి పదేళ్లయినా పోడు పట్టాలు ఇవ్వకపోవడంపై కమ్యూనిస్టులు కేసీఆర్ పై ఒత్తిడి తేవడంతో నాలుగున్నర లక్షల ఎకరాలకు పట్టాలు ఇచ్చారన్నారు. దుమ్ముగూడెం ప్రాజెక్టు వస్తే ఏడు లక్షల ఎకరాలు సస్యశ్యామలం అవుతాయని 2,600 కిమీ పాదయాత్ర చేశానన్నారు. మోకాళ్ల యాత్ర చేసినా దుమ్ముగూడెం సాధించలేరని ఆనాడు ఎద్దేవా చేసిన తుమ్మల, చంద్రబాబు ఆ తర్వాత ఎన్నికలలో ఓడిపోయారన్నారు. సీపీఐ (ఎం) పోరాట ఫలితంగా దుమ్ముగూడెం ప్రాజెక్టుకు నాటి ముఖ్యమంత్రి వైఎస్ఆర్ శంకుస్థాపన చేశారన్నారు. ఆ తర్వాత నిధుల కోసం కూడా పాదయాత్ర చేసి రూ. 600 కోట్లు సాధించామన్నారు. దుమ్ముగూడెం పేరు మార్చి చేపట్టిన సీతారామ ప్రాజెక్టు ఇంత వరకూ పూర్తి చేయలేదన్నారు. ఆశాలు, అంగన్ వాడీలు, మధ్యాహ్న భోజన వర్కర్లు...ఇలా అందరి కోసం పోరాడిన చరిత్ర కమ్యూనిస్టులదే అన్నారు. ఉపేందర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి ఏ పోరాటం చేశారని వారికి ఓటేయాలని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై ఏనాడైనా అసెంబ్లీ, పార్లమెంట్లలో మాట్లాడారా? అని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలు ఇస్తున్న శ్రీనివాసరెడ్డి పొరపాటున గెలిస్తే పార్టీ మారనని ఏడో గ్యారెంటీ ఇవ్వగలవా? అని నిలదీశారు.

తమ్మినేనిది పోరాట చరిత్ర: బి.వెంకట్

అగ్రకులంలో పుట్టి దళితుల కోసం పోరాడిన వ్యక్తి తమ్మినేని వీరభద్రమని సీపీఐ(ఎం) జాతీయ నాయకులు బి.వెంకట్ అన్నారు. ఉపేందర్ రెడ్డి చావు కోరుకుంటే తమ్మినేని బతుకు కోరుతాడన్నారు. శ్రీనివాసరెడ్డి ఏ పోరాటం చేశాడని గెలిపించాలని ప్రశ్నించారు. కమ్యూనిస్టులంతా కలిసి పనిచేసి మన అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. డబ్బు తప్ప ఇంకేమి తెలియని ధన మదాంధులను గెలిపిద్దామా? లేక పోరాట యోధులను గెలిపిద్దామా? అని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రశ్నించారు. కుల వివక్షకు వ్యతిరేకంగా తమ్మినేని వీరభద్రం నాయకత్వంలో 1200 ఎస్సీ కాలనీలు తిరిగి సైకిల్ యాత్ర చేస్తే ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో దళిత కాలనీలు, తండాలు అభివృద్ధి చెందాయని నున్నా తెలిపారు. దుమ్ముగూడెం ప్రాజెక్టు సాధన కోసం పాదయాత్ర చేసి, శంకుస్థాపన చేయించిన ఘనత సీపీఐ (ఎం)ది, తమ్మినేనిది అన్నారు. పార్టీ ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి నంద్ర ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్, జిల్లా కమిటీ సభ్యులు నవీన్ రెడ్డి, బషీరుద్దీన్, ఊరడి సుదర్శన్ రెడ్డి, కొమ్ము శ్రీను, రమ్య, పొన్నెకంటి సంగయ్య, డాక్టర్ వెంకటేశ్వరరావు, తోట పెద వెంకటరెడ్డి పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సెమినార్



మాట్లాడుతున్న నున్నా నాగేశ్వరరావు, వై. విక్రమ్



ప్రజా స్వామ్యం ఎన్నికలు సీపీఐ(ఎం) వైఖరి అనే అంశంపై ఆ పార్టీ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సెమినార్‌ను శనివారం ఖమ్మం మంచికంటి హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మాట్లాడారు. ప్రజాస్వామ్యానికి మూలస్తంభాలైన లౌకికతత్వం, ఆర్థిక వృద్ధి, సామాజిక న్యాయం, ఫెడరలిజం అంశాలపై దాడి పెద్ద ఎత్తున జరుగుతున్నదని చెప్పారు.

ఓటును నిర్భయంగా వినియోగించుకోవాలి

- సిఐ శివప్రసాద్

నవ తెలంగాణ-పినపాక

ప్రతి ఒక్క పౌరుడు ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఈ.బయ్యారం సీఐ శివప్రసాద్ అవగాహన కల్పించారు. శనివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పినపాక గ్రామంలోని గ్రామ యువతకు ఓటింగ్ నమోదు ప్రక్రియపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ శివప్రసాద్ మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రతి ఒక్కరు తమ అమూల్యమైన ఓటును నిర్భయంగా, నిష్పక్షపాతంగా ఉపయోగించుకోవాలని ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా ప్రజాస్వామ్యబద్ధంగా జరిగే ఎన్నికలలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలన్నారు.ఓటు హక్కును వినియోగించుకోవడం తమ బాధ్యతగా గుర్తించి సరైన నాయకున్ని ఎన్నుకోవాలని సూచించారు. నిజమైన నాయకుని ఎన్నుకున్నప్పుడే గ్రామాభివద్ధి ,దేశాభివద్ధి త్వరితగతిన జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. ఎన్నికల సమయంలో ఎటువంటి వివాదాలకు పోకుండా జాగ్రత్తలు పాటించాలని ఈ సమయంలో రాజకీయ వివాదాలు లేకుండా ముందుకు సాగాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐ సతీష్ , స్థానిక సర్పంచ్ గొగ్గల నాగేశ్వరరావు ,పోలీస్ సిబ్బంది,గ్రామ యువత, గ్రామస్తులు పాల్గొన్నారు.



రాజ్యాంగంపై అవగాహన అవసరం

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్

నవతెలంగాణ-కొత్తగూడెం లీగల్

రాజ్యాంగంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని శనివారం జిల్లా కోర్టు కాన్ఫరెన్స్ హాలులో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ పేర్కొన్నారు. భారత రాజ్యాంగం పట్ల ప్రతి పౌరుడు బాధ్యత, గౌరవంగ నడుచుకోవాలని కోరారు. దేశంలో నివసించే అన్ని మతాల ప్రజల మధ్య ఐక్యత సమానత్వం ఉండాలని రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించారని తెలిపారు. రాజ్యాంగం పౌరులందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం సోదర భావాన్ని తెలియజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం.శ్యామ్‌శ్రీ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి. రామారావు, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఏ.సుచరిత, కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు డి.రమేష్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి.పురుషోత్తం రావు, న్యాయవాదులు లక్కినేని సత్యనారాయణ, అనుబ్రోలు రాంప్రసాదరావు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ ఏ.పార్వతి, జిల్లా కోర్టు ఏ.ఓ మోహన్ దాస్, రామకోటి, నాయవాదులు, న్యాయశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.



మాయమాటలు చెప్పడంలో కేసీఆర్ దిట్ట

నవతెలంగాణ-కూసుమంచి

సీపీఐ బలపరిచిన పాలేరు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండలంలో శనివారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఈ ఎన్నికల ఫలితాలు చాలా అవసరం అన్నారు. తెలంగాణా సాదించుకుని పది సంవత్సరాలైన ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది, కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యేటప్పుడు చెప్పిన మాటలు అయిన తరువాత చేసే పనులకు సంబంధం ఉండదు, మాయమాటలు చెప్పడం లో కేసీఆర్ దిట్ట అన్నారు.మిమ్మల్ని భూమి మీద కాదు,చంద్రమండలం మీద నడిపిస్తా అని చెప్తాడు... కాంగ్రెస్ అధికారం లోకి వస్తే ఆర్టీసీ బస్సులో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయవచ్చు... ఆరోగ్య శ్రీ ద్వారా 10 లక్షలు, రెండు వందల యూనిట్ ల కరెంట్ ఉచితంగా ఇస్తుంది...నాణ్యమైన సన్న బియ్యం ఇస్తామన్నారు. ప్రభుత్వం ఇప్పటి వరకు కొత్త రేషన్ కార్డు, కొత్త పెన్షన్ ఇవ్వలేదని ఎద్దేవ చేశారు. మీ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు.

వలస దారుల ఆటలు ఇక్కడ సాగవు

- ప్రజల గుండెల్లో నేను...నా గుండెలో ప్రజలున్నారు
- అమావాస్య...పున్నమి వాసులకు ప్రజలే బుద్ధి చెబుతారు
- నియోజకవర్గంలో లక్ష ఇండ్లు కట్టించాను
- ఇండ్ల స్థలాలు ఇచ్చి పేదలను ఆదుకున్నా
- రూ.350 కోట్లతో కొత్తగూడెం మున్సిపాలిటీ అభివృద్ధి
- ఎన్నికల ప్రచారంలో వనమా



నవతెలంగాణ-కొత్తగూడెం

ఎన్నికలప్పుడు ఒకలా....ఓడితే మరోలా...చుక్కల్లో చంద్రుని వలే కనిపించే వలసదారుల ఆటలు ఇక్కడ సాగవని ప్రజల గుండెల్లో నేను...నా గుండెలో నా ప్రజలు ఉన్నారని, ఎన్ని కపట నాటకాలు ఆడినా ఈ ఎన్నికల్లో విజయం తనకే కట్టబెడతారని కొత్తగూడెం నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 23, 33, 34,24, 26, 25, 36, 1, 2, 3, 4, 5, 27 వార్డులలో నిర్వహించిన ప్రచారంలో ఆయన మాట్లాడారు. నేను గెలిచినా... ఓడినా...ప్రజల్లోనే ఉంటానని, ఉన్నానని చెప్పారు. కానీ, కొంత మంది ఎన్నికలు వచ్చినప్పుడు ఒకతీరుగా, ఓడి నప్పుడు మరోల వ్యవహరిస్తూ ఉంటారని చెప్పారు. అమావాస్య పున్నమి వచ్చే వారికి గూడెం వాసులే బుద్ధి చెప్తారన్నారు. నియోజకవర్గాన్ని అడుగడుగునా అభివృద్ధి చేసిన ఘనత తనదేనన్నారు. నియోజకవర్గంలో లక్ష ఇండ్లు కట్టించాలని కొత్తగూడెం నియోజకవర్గానికి కిన్నెరసాని నీళ్లను తీసుకువచ్చి ప్రజలు దహర్తిని తీర్చానని తెలిపారు. రూ.350 కోట్ల నిధులను తీసుకువచ్చి కొత్తగూడెం మున్సిపాలిటీని అందరంగా తీర్చిదిద్దుతున్నానన్నారు. ఇళ్ల స్థలాలతో పాటు ఇల్లు లేని ప్రజలు తనను అడగగానే 800 మంది నిరుపేద ప్రజలకు పాత కొత్తగూడెం ఏరియాలో స్థలాన్ని కేటాయించానన్నారు. పోస్ట్ ఆఫీస్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయించానని, మైనార్టీ ముస్లింల కోసం ఉర్దూఘర్‌ను నిర్మించానన్నారు. పట్టణంలోని ప్రజలకు ఇండ్లపై ఎటువంటి హక్కు లేకపోవడంతో 13 వేల కుటుంబాలకు ఇళ్ల పట్టాలు ఇచ్చి వారికి హక్కు కల్పించానన్నారు. అండర్ బ్రిడ్జి, మొరేడు బ్రిడ్జి గోధుమ వాగు బ్రిడ్జిలను నిర్మించి ప్రజల రాకపోకల ఇబ్బందులను తొలగించానన్నారు. నియోజకవర్గ ప్రజలను ఓటు అడిగే హక్కు తన ఒక్కడికే ఉందని వనమా స్పష్టం చేశారు. మాయ మాటలు చెబుతూ ప్రజల ముందుకు వస్తున్న వలసదారులను తరిమికొట్టాలని పిలుపు నిచ్చారు. ప్రజల మధ్య ఉండకుండా ప్రజల సమస్యలు పట్టించుకోకుండా అభివృద్ధికి ఆమడ దూరంలో నియోజకవర్గాన్ని ఉంచే వారికి రానున్న ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మధిరలో పూర్వ వైభవం తేవాలి

- సీఐటీయు ఆల్ఇండియా కోశాధికారి సాయిబాబు



నవతెలంగాణ-ఎర్రుపాలెం

సీపీఐ(ఎం) మధిర అభ్యర్థిగా పోటీచేస్తున్న పాలడుగు భాస్కర్ గెలిచే అవకాశం ఉన్నందున పార్టీ శ్రేణులు గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి ప్రత్యర్థుల ప్రచారానికి దీటుగా ముమ్మర ప్రచారాన్ని నిర్వహించాలని, మధిరలో పూర్వ వైభవాన్ని తీసుకొని రావడానికి ప్రయత్నం చేయాలని సిఐటియు ఆల్ ఇండియా కోశాధికారి సాయిబాబు నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. మండల కేంద్రమైన ఎర్రుపాలెం రామ్‌శెట్టి పుల్లయ్య భవనం నందు ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని గామాసు జోగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబు మాట్లాడుతూ గ్రామాలలో పాలడుగు భాస్కర్‌కు రోజురోజుకు ఆదరణ పెరుగుతుందని, మధిర నియోజక వర్గంలో ఎర్రజెండా ఎగరడం ఖాయమని అన్నారు. ఈ ఎన్నికలలో డబ్బు ప్రాముఖ్యత సంతరించుకుందని, డబ్బు కీలక కావడంతో దా ని వలన ప్రజలకు -జరిగే నష్టాలను వివరించి ప్రచారం చేయాలని అన్నారు. ఆ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు డబ్బులు ఇవ్వకపోతే కనీసం కరపత్రాలు పంచే దిక్కు కూడా లేదని విమర్శించారు .ప్రజా సమస్యల పైన నిరంతరం పోరాటాలు చేస్తూ కార్మిక కర్షక ప్రజల పక్షాన నిలబడి పాలక పక్షాలతో కలబడి చట్ట స భలలో ప్రజా గొంతుకగా ప్రజల పక్షాన పోరాడే పాలడుగు భాస్కర్ లాంటి ప్రజా గొంతుకను మధిర నియోజకవర్గంలో గెలిపించే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య, సగుర్తి సంజీవరావు, గొల్లపూడి కోటేశ్వరరావు, ఆంగోతు వెంకటేశ్వర్లు, షేక్ లాల, రామిశెట్టి సురేష్, దేవరకొండ రామకృష్ణ, జార్జి టెన్నీస్, శ్రీనివాసరావు, షేక్ నాగుల మీరా, నాగులవంచ వెంకట్రామయ్య, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టులను ఆదరించేది ఆదివాసీలే...

- సీపీఐ(ఎం) అభ్యర్థులు గెలిస్తే కేరళ మోడల్ పాలన
- ధన అహంకారం ప్రదర్శిస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను ఓడించండి
- సీపీఐ(ఎం) జాతీయ నాయకులు వెంకట్ పిలుపు



నవతెలంగాణ - అశ్వారావుపేట

కమ్యూనిస్టులను అత్యధికంగా ఆదరించే ఆదివాసీలేనని, వీరి కోసం పనిచేసేది కమ్యూనిస్టులు మాత్రమేనని సీపీఐ(ఎం) జాతీయ నాయకులు వెంకట్ చెప్పారు. అటవీ గిరిజనుల, సంఘటిత, అసంఘటిత కార్మికులు, కర్షకుల, శ్రామికుల సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం పనిచేసే సీపీఐ(ఎం) అభ్యర్థి అర్జున్‌రావు పిట్టలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని వినాయకపురం పంచాయతీ దబ్బతోగులో మండల కమిటీ సభ్యులు సోడెం ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సీపీఐ(ఎం) అభ్యర్థులు గెలిస్తే కేరళ మోడల్ లో పరిపాలన చేసే అవకాశం ఉంటుందని, అక్కడి సీఎం పినరయ్ విజయన్ నేతృత్వంలోని కేరళ ప్రభుత్వం ఆదివాసీలు అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని అన్నారు. ఇందులో భాగంగా 3 లక్షల గిరిజన కుటుంబాలకు రూ.7 లక్షల 40 వేలతో గృహాలు నిర్మించిందని అన్నారు. గడిచిన 6 సంవత్సరాలలో 2 లక్షల 70వేలు ఉద్యోగాలు కల్పించారన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు ధన అహంకారం ప్రదర్శిస్తూ ఓటుకు నోటు బేరం చేస్తున్నాయని, ఇలాంటి పార్టీలను ఓడించాలని తెలిపారు. ప్రస్తుతం పోటీలో ఉన్న ప్రధాన పార్టీల అభ్యర్థులు మెచ్చా నాగేశ్వరరావు, జారే ఆదినారాయణలకన్నా సీపీఐ(ఎం) అభ్యర్థి అర్జున్ రావు పిట్టల అత్యంత నిజాయితీ, నిరాడంబరం గల వ్యక్తి అని, ఈయన్ని గెలిపించడం ద్వారా అశ్వారావుపేట నియోజక వర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈయన గుర్తు సుత్తి కొడవలి నక్షత్రంపై అమూల్యమైన ఓటు వేసి అర్జున్ గెలిపించాలని కోరారు. ఈ గ్రామానికి చేరిన బి.వెంకట్‌కు ముందుగా పూలు జల్లుతూ ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థి అర్జున్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య, లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు బి.చిరంజీవి, మండల కమిటీ సభ్యులు గడ్డం సత్యనారాయణ, మడిపల్లి వెంకటేశ్వరరావు, తగరం నిర్మల పాల్గొన్నారు.

గులాబీ జెండా నిరుపేదలకు అండ..

- వ్యవసాయ ఆధారిత పరిశ్రమను ఏర్పాటు చేయటానికి కృషి
- పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మంచి యాక్టర్..
- పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి



నవతెలంగాణ -కూసుమంచి

గులాబీ జెండా నిరుపేదల అండా అని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. శనివారం బీఆర్ఎస్ పార్టీ, పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి మండలంలోని కేశ్వపురం, దేవుని తండా, చింతల తండా, చౌటపల్లి, పాలేరు, నాయకన్ గూడెం, లోక్యతండ, గంగబండ తండా, కూసుమంచి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గులాబీ జెండా నిరుపేదలకు అండగా నిలిచిందని, కేసిఆర్ కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రపంచంలో ఎక్కడా లేని పథకాలను రాష్ట్రంలో అమలు చేశారన్నారు. రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, దళిత బంధు, బీసీ బంధు, కేసీఆర్ కిట్టు ఇలా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌కే దక్కిందన్నారు. బీఆర్ఎస్ మరోసారి అధికారంలోకి రాగానే మహిళలకు ప్రతినెల 3 వేల రూపాయకు అందిస్తామని, రూ.400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని, ఆసరా పింఛన్లను ఐదువేలకు, వికలాంగుల పింఛను 6వేలకు, రైతుబంధును 16 వేలకు, ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితిని 15 లక్షల రూపాయలకు పెంచుతామన్నారు. తెల్ల రేషన్ కార్డు గల ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందించడంతోపాటు ఐదు లక్షల రూపాయల బీమా వర్తింప చేస్తామన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి అసెంబ్లీకి పంపితే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని, అలాగే పాలేరులో మన దగ్గర వ్యవసాయంపై ఆధారపడి జీవించే కుటుంబాలు ఎక్కువ, కనుక మన పాలేరు నియోజకవర్గంలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమను ఏర్పాటు చేయటానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంచి యాక్టర్.. నటన బాగా చేస్తాడు, నాకు ఆయన మాదిరి యాక్టింగ్ చేయటం రాదు, ఉన్నది ఉన్నట్టుగా మాట్లాడుతానని అన్నారు. నేను జనాన్ని నమ్ముతా, నేను జనంలోనే ఉంటా, కచ్చితంగా జనం నాతోనే ఉంటారు, గత ఐదేళ్లుగా నేను మీతో ఉన్న.. మీలో ఉన్న..మీ మధ్యలో ఉన్నా..నన్ను కలవడానికి ఎవరి అపాయిట్మెంట్ అవసరంలేదు.ఏ నేతలను తీసుకోని రానవసరం లేకుండా,మీరందరు డైరెక్టుగా నన్ను కలిసారి,గతంలో ఏ ఎమ్మెల్యే అయిన ఏ రాజకీయ నాయకుడైన మీ ఇళ్లకు వచ్చారా అలోచించండి అన్నారు.



అపూర్వ స్పందన...

ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఎన్నికల ప్రచార నిర్వహించిన గ్రామ గ్రామాన బిఆర్ఎస్ కార్యకర్తలు పూలమాలలు గజమాలలు, ప్రతి పూలు గ్రామంలో అడుగడుగునా పూలు చల్లుకుంటూ ఘన స్వాగతం పలికారు. ప్రతి గ్రామాన పూర్వ స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.